

# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 23-09-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 12 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రక్షణశాఖపైనే మెరుపు దాడి.. సిగ్గుచేటు

**రాఫెల్ విషయంపై మరోసారి విమర్శనాస్త్రాలు సంధించిన రాహుల్‌గాంధీ**



దిల్లీ: రాఫెల్ ఒప్పందం విషయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మరోసారి ప్రధాని మోదీపై తన విమర్శనాస్త్రాలు సంధించారు. రాఫెల్ పేరుతో మోదీ, అనిల్ అంబానీలు రక్షణశాఖపై తరువాయి 2లో..

# ఒడిషా ప్రభుత్వంపై ప్రధాని మోడీ విమర్శలు



- ఫర్టిలైజర్ ప్లాంట్‌కు ప్రధాని శంకుస్థాపన
- ప్లాంట్ ప్రారంభోత్సవానికి మూడేళ్ల తర్వాత నేనే వస్తా
- ఆరోగ్య పథకానికి నవీన్ పట్నాయక్ సహకరించడం లేదు
- పారిశుద్ధ్యం వైపు ఒడిషా అడుగులు వేయాలి
- రాష్ట్రానికి కొత్తగా ఐదు మెడికల్ కాలేజీలు

ఒడిషా: 2019లో అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం అవుతున్న ఒడిషా ప్రభుత్వంపై ప్రధాని మోడీ విమర్శలు గుప్పించారు. ఒడిషాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ప్రధాని అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం నవీన్ పట్నాయక్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు ప్రధాని మోడీ. బొగ్గు గ్యాస్ ఆధారిత ఫర్టిలైజర్ ప్లాంట్‌కు ప్రధాని శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ తరువాయి 2లో..

# తిరుపతిని అభివృద్ధి చేసింది తెదేపాయే




- జాతీయ రహదారులతో తిరుపతిని అనుసంధానం
- దేశంలో 30 శాతం సెల్‌ఫోన్లు మన రాష్ట్రంలోనే
- యువనేస్తం పథకం ప్రపంచానికే ఆదర్శం

**తిరుపతి బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

తిరుపతి : ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతిని దివ్యక్షేత్రంగానే కాకుండా మెడికల్, ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. తిరుపతిలోని నెహ్రూనగర్‌లో డిజిటల్ డోర్ నంబర్ల కార్యక్రమాన్ని చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం నెహ్రూ మున్సిపల్ మైదానంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. తిరుపతిని నంబర్‌వన్ స్మార్ట్ సిటీగా మార్చేందుకు ఎంతో కృషి చేస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. అనేక జాతీయ రహదారులతో తిరుపతిని అనుసంధానం చేస్తామని చెప్పారు. తిరుపతిని అన్ని రకాలుగా అభివృద్ధి చేసింది ఒక్క తెదేపానేనని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రానికి సెల్‌కాన్, నిక్సాన్, రిలయన్స్ వంటి సంస్థలు వచ్చాయని.. దేశంలో 30 శాతం సెల్‌ఫోన్లు తరువాయి 2లో..

## రాఫెల్‌పై ఆరోపణలన్నీ నిరాధారమైనవి

**కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్**



దిల్లీ: రాఫెల్ యుద్ధ విమానాల ఒప్పందంపై ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు హోలన్ చేసిన వ్యాఖ్యలపై దేశంలో రాజకీయ దుమారం రేగింది. హోలన్ వ్యాఖ్యలతో కేంద్ర ప్రభుత్వంపై విమర్శల దాడికి దిగింది ప్రతిపక్ష కాంగ్రెస్. హోలన్ చెప్పింది నిజమా.. అబద్ధమా చెప్పాలంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజా వివాదంపై కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. ఆరోపణల్నీ నిరాధారమైనవి అని అన్నారు. రాఫెల్ అంశాన్ని వివాదాస్పదం చేయడంలో అర్థం లేదు. ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను పరిశీలిస్తున్నామని ఇప్పటికే రక్షణశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. రాఫెల్‌పై వస్తున్న ఆరోపణలన్నీ నిరాధారమైనవే అని రాజ్‌నాథ్ అన్నారు. విమానాల తయారీలో భాగస్వామిగా రిలయన్స్ డిఫెన్స్‌ను ఎంపిక చేసుకోవాలని భారత ప్రభుత్వమే డసో ఏవియేషన్ సంస్థకు సూచించిందని మాజీ అధ్యక్షుడు హోలన్ చెప్పినట్లు ఫ్రెంచి పత్రిక మీడియాపార్ట్ వెల్లడించింది. దీంతో రాఫెల్ వివాదం మరోసారి సంచలనంగా మారింది. అయితే డసో ఏవియేషన్ మాత్రం హోలన్ వ్యాఖ్యలను తోసిపుచ్చింది.

తమ ఇష్టానుసారంగానే రిలయన్స్ డిఫెన్స్‌ను తమ భాగస్వామిగా ఎంచుకున్నట్లు చెబుతోంది. మరోవైపు రాఫెల్ మోసంపై పెదవి విప్పాలంటూ ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నాయి.

## పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పాల్సిందే : ఆర్మీ చీఫ్



న్యూఢిల్లీ : పాకిస్థాన్ సైన్యానికి, జమ్మూ-కశ్మీరులోని ఉగ్రవాదులకు దీటైన జవాబు ఇవ్వవలసి సమయం ఆసన్నమైందని భారత సైన్యాధ్యక్షుడు జనరల్ బిపిన్ రావత్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆటవికతను ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ సైన్యం, జమ్మూ-కశ్మీరులోని ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. వాళ్ళకు అర్థమయ్యే విధంగానే చెల్లుకు చెల్లు చెప్పవలసిన సమయం వచ్చిందన్నారు. అదే సమయంలో వాళ్ళు అనుసరిస్తున్న ఆటవికతను అనుసరించకుండా ఈ సమాధానమివ్వాలని చెప్పారు. ఎదుటి పక్షం కూడా అదే నొప్పిని అనుభవించాలన్నారు. మన ప్రభుత్వ విధానం చాలా స్పష్టంగా ఉందని జనరల్ బిపిన్ రావత్ పేర్కొన్నారు. చర్చలు, ఉగ్రవాదం ఒకేసారి సాధ్యం కాదని అరమరికలు లేకుండా చెప్పిందన్నారు. ఉగ్రవాద మహమ్మారికి పాకిస్థాన్ కళ్ళెం తరువాయి 2లో..

## హెచ్ 1బీ భాగస్వాములకు కష్టకాలం!

**వర్క్ పర్మిట్‌పై 3 నెలల్లో నిర్ణయం తీసుకుంటామన్న అమెరికా**

వాషింగ్టన్: హెచ్ 1బీ వీసాలపై అమెరికాలో ఉద్యోగం చేస్తున్న వారి జీవిత భాగస్వాములకు మరోసారి కష్టకాలం ఎదురైంది. వీరి పని అనుమతిని రద్దుచేసే విషయంపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకుంటామని ట్రంప్ సర్కార్ నేడు ఫెడరల్ కోర్టుకు తెలిపింది. హెచ్4 వీసాదారుల(హెచ్ 1బీ భాగస్వాములకు ఇచ్చే వీసా) పని అనుమతిని రద్దు చేస్తామని గత కొంతకాలంగా ట్రంప్ ప్రభుత్వం బహిరంగంగానే చెబుతోంది. తాజాగా మరో మూడు నెలల్లోగా దీనిపై అధికారికంగా నిర్ణయం తీసుకోనున్నట్లు కోర్టుకు చెప్పింది. దీంతో హెచ్4 వీసాదారులు ఆందోళనకు గురవుతున్నారు. హెచ్-1బీ వీసాదారుల భాగస్వాములు, గ్రీన్‌కార్డ్ కోసం ఎదురు చూస్తున్నవారి భాగస్వాములు హెచ్4 డిపెండెంట్ వీసాలతో అమెరికాలో ఉద్యోగాలు చేయొచ్చని పేర్కొంటూ 2015లో అప్పటి ఒబామా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే ఈ నిర్ణయం వల్ల అమెరికన్లకు ఉద్యోగాలు తగ్గిపోయాయని ఆరోపణలు వస్తున్నాయి. దీంతో హెచ్4 వీసాదారులకు వర్క్ పర్మిట్‌ను రద్దు చేస్తామని ఈ ఏడాది ఫిబ్రవరి 28న ట్రంప్ తరువాయి 2లో..

# మాకు పింఛన్ ఇవ్వండి

- జననేతకు జర్నలిస్టుల విజ్ఞప్తి
- రేషన్, పింఛన్ అందడం లేదు
- రామవరం మహిళల మొర
- బస్సుల్లేక ఇబ్బంది పడుతున్నాం
- వైఎస్ జగన్‌తో విద్యార్థినిలు
- పాదయాత్రలో విజ్ఞప్తుల వెల్లువ



విశాఖపట్నం: వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడ వైయస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర 267వరోజు శనివారం భీమిలి నియోజకవర్గంలోని పపాలవానిపాలెం క్రాస్ శివారులోని శిబిరం నుంచి ప్రారంభమై కొలవానిపాలెం, బీమేంద్రపాలెం, ఎర్రవానిపాలెం, రామవరం మీదుగా గండి గుండం క్రాస్ వరకు కొనసాగింది. రోజంతా భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం మండలంలోనే పర్యటించిన జననేత, ప్రతిచోట ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శనివారం ఉదయం పపాలవానిపాలెం క్రాస్ శివారు శిబిరం వద్ద ప్రారంభమైన యాత్రకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు, పార్టీ కార్యకర్తలు సంఘీభావం ప్రకటించారు.

**ఘన స్వాగతం** : పాదయాత్రలో తొలుత కొలవానిపాలెం చేరుకున్న వైయస్.జగన్‌కు స్థానికులు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో వచ్చిన మహిళలు జననేతకు నీరాజం పలికారు.

**జర్నలిస్టుల భేటీ** : మరోవైపు పాదయాత్రలో వైయస్.జగన్‌ను కలిసిన ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ప్రతినిధులు పలు సమస్యలు ప్రస్తావించారు.

తమిళనాడు, కర్ణాటకలో మాదిరిగా 58 ఏళ్లు నిండి పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు రూ.10వేల పింఛను ఇవ్వాలని, ఒకవేళ ఆ జర్నలిస్టు మరణిస్తే ఆయన భార్యకు రూ.5వేల పింఛను ఇవ్వాలని, అన్ని జిల్లాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, జర్నలిజంలో వివిధ విభాగాలకు సాంకేతిక వనరులు కల్పించాలని వారు జననేతకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన తరువాయి 7లో..











68 వార్డ్ లక్ష్మీనగర్ గోపాలపట్నం యందు ఎల్ ఎల్ ఆర్ మేళా కార్యక్రమంను ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు చేతులు మిదిగా ప్రారంభించురు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతిఒక్కరు మేళా కార్యక్రమంను వినియోగింజుకోవలని. రవాణా శాఖ నిబంధనలు, మరియు ట్రాఫిక్ నిబంధనలు. పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.టిఒ ఎ.హెచ్ ఖాన్, గోపాలపట్నం సిఐ పైడియ్య , టిడిపి నాయకులు. ఖ. బాలసుబ్రహ్మణ్యం, చీ. సత్తిరాజు, తులసిరామ్, కొల్లి అప్పారావు, జయశంకర్, ఒలిగింటి అప్పారావు. మీదలగున్నవారు పాల్గొన్నారు.



28వ వార్డ్ లో శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక మహిళా మండలి ఆధ్వర్యంలో అల్లిపురం, వెంకటేశ్వర మెట్ట ఏరియాలో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు . అందులో భాగంగా దక్షిణ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి పాల్గొన్నారు. మహిళలు వై చిన్నమ్మలు, జీ సుశీల, బి కల్యాణి, ఎస్ వరలక్ష్మి, జీ మానస, బి రాము తదితరులు పాల్గొన్నారు.

# భారీ అన్నసమారధన

## ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : వివేకానంద నగర్‌లో వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో వినాయక ఉత్సావాల్లో భాగంగా, శనివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్ధానిక ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ హాజరై స్వామ్మివారిని దర్శించుకున్నారు. వీరికి ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్సులు డాక్టర్ సత్యవతి విష్నుమూర్తి ఎమ్మెల్యే పీలాను సత్కరించారు. అనంతరం సుమారు 1000 మందికి అన్నసమారాధన నిర్వహించారు. ఈ అన్నసమారాధనకి పట్టణ నలుమూలల నుంచి, ప్రజలు హాజరై స్వామివారిని దర్సించుకుని ప్రసాదం స్వీకరించారు. అనంతరం స్వామివారిని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కోలా టాలు, అన్నమాచార్య కీర్తనలు, నృత్యాలు, భజనలతో స్వామివారిని అంగ రంగ వైభవంగా ఊరేగింపుగా పురవీధుల్లో తిప్పి శారదా ఘాట్‌లో నిమజ్జనం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్సి బుద్ద నాగజగదీశ్వరరావు, పట్టణ అధ్యక్షులు డాక్టర్ కెకెవి నారాయణరావు, ఎంపీపీలు కొణతాల వెంకటసావిత్రి, పంచదార్ల లక్ష్మి, ఆర్ఈసిఎస్ చైర్మన్ మళ్ల రమణరావు, డిసిసిబీ చైర్మన్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, బాలాజీ, కొణతాల జగన్, రొంగలి శ్రీరాంమూర్తి, దంతులూరి దిలీప్ కుమార్, ప్రభాకరచౌదరి, బుదిరెడ్డి శ్రీనివాసరావు, మలసాల కుమార్‌రాజా, తదితరులు పాల్గొన్నారు.



**మొదటి పేజీ తరువాయి**

## ఒడిషా ప్రభుత్వంపై ప్రధాని మోడీ విమర్శలు

ఫర్టిలైజర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్న నిర్ణయం 2000లో తీసుకోవడం జరిగిందని ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాకపోవడం తనను షాక్‌కు గురిచేసిందన్నారు. మూడేళ్ల తర్వాత మళ్లీ ప్లాంట్ ప్రారంబోత్సవానికి వస్తా ప్లాంట్ పూర్తయ్యేందుకు ఎంత సమయం పడుతుందని తాను అధికారులను అడిగితే మూడేళ్ల సమయం పడుతుందని సమాధానం ఇచ్చారని..తిరిగి ప్లాంట్ ప్రారంభోత్సవానికి తను మూడేళ్ల తర్వాత వస్తానని మోడీ సభలో తెలిపారు. తాల్చర్ ఫెర్టిలైజన్స్ లిమిటెడ్, గెయిల్, కోల్ ఇండియా లిమిటెడ్, కెమికల్స్ అండ్ ఫర్టిలెజర్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్లు సంయుక్తంగా ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నాయి. 2022 కల్లా పూర్తయ్యే ఈ ప్రాజెక్టుతో ఒడిషాలో యూరియా కొరత ఉండదని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు ఒడిషా రాష్ట్రంలో యూరియా ఉత్పత్తి కేంద్రం లేదు. ఆయుష్మాన్ భారత్ పథకం నుంచి నవీన్ తప్పుకున్నారు కమీషన్ల కోసం పనిచేయడం, సరైన సమయంలో నిర్ణయం తీసుకోలేకపోవడంతోనే ఇలాంటి ప్లాంట్ల నిర్మాణంలో జాప్యం జరుగుతోందని మోడీ మండిపడ్డారు. అంతేకాదు ఆయుష్మాన్ భారత్ పథకం నుంచి నవీన్ పట్నాయక్ ప్రభుత్వం తప్పుకోవడాన్ని తప్పుబట్టారు ప్రధాని. ప్రజల ఆరోగ్యం కోసం కేంద్రం మంచి పథకాన్ని ప్రారంభిస్తుంటే... అందుకు నవీన్ పట్నాయక్ సహకరించడం లేదని మోడీ ఆరోపించారు. ఇలా అయితే తాను నిస్సహాయ స్థితిలో ఉండటం తప్ప ఏమీ చేయలేనని మోడీ ప్రజలకు వివరించారు. సెప్టెంబర్ 23న జార్ఖండ్‌లో ప్రారంభం కానున్న ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం ద్వారా 10 కోట్ల కుటుంబాలు అంటే 50 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందనున్నారని ప్రధాని తెలిపారు.

పారిశుద్ధ్యంలో ఒడిషా వెనకబడి ఉంది పారిశుద్ధ్యం వైపు ఒడిషా అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైందన్న ప్రధాని.. పారిశుద్ధ్యం విషయంలో ఇతర రాష్ట్రాలతో పోటీపడాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే పారిశుద్ధ్యంపై ఒడిషా సీఎం నవీన్ పట్నాయక్‌ను హెచ్చరించినట్లు ప్రధాన తెలిపారు. పారిశుద్ధ్య విషయంలో ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఒడిషా వెనకబడి ఉందని తాను చెప్పినట్లు ప్రధాని స్పష్టం చేశారు. ప్రజలను అనారోగ్యపాలు చేయొద్దని తాను సీఎంకు చెప్పినట్లు ప్రధాని వెల్లడించారు. ఇదిలా ఉంటే ఒడిషా రాష్ట్రానికి కొత్తగా ఐదు మెడికల్ కాలేజీలు శాంక్షన్ అయ్యాయని చెప్పిన ప్రధాని మోడీ... ఇందుకోసం కేంద్రం రూ.570 కోట్లు నిధులు ఇస్తోందన్నారు.

## తిరుపతిని అభివృద్ధి చేసింది తెదేపాయే

మన రాష్ట్రంలోనే తయారవుతున్నాయని వివరించారు. ఒకప్పుడు తాను టెక్నాలజీని ప్రోత్సహించానని.. ఇప్పుడు ప్రకృతిని ప్రోత్సహిస్తున్నానని సీఎం చెప్పారు. ప్రకృతి సేద్యం వల్ల ఆరోగ్యంతోపాటు పంట దిగుబడి లాభాలు కూడా పెరుగుతాయని వివరించారు. ఈ ఏడాది రాష్ట్రంలో 5 లక్షల మంది రైతులు ప్రకృతి సేద్యం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో చేపట్టిన ముఖ్యమంత్రి యువనేస్తం పథకం ప్రపంచానికే ఆదర్శమన్నారు. నిరుద్యోగులకు, యువతకు అండగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

## రక్షణశాఖపైనే మెరుపు దాడి.. సిగ్గుచేటు

సర్జికల్ దాడులు చేశారని దుయ్యబట్టారు. రాఫెల్ ఒప్పందం విషయంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఫ్రాన్సోవా హోలెన్ సంచలన వ్యాఖ్యలు చేసిన అనంతరం మరోసారి రాహుల్ ట్విటర్ ద్వారా స్పందించారు. ప్రధాని, అనిల్ అంబానీ సంయుక్తంగా భారతీయ రక్షణ దళాలపై రూ.1.3లక్షల కోట్ల మేర సర్జికల్ దాడులు చేశారు. మోదీజీ మీరు అమరవీరుల రక్తాన్ని అగౌరవపరిచారు. ఇది సిగ్గుచేటు. మీరు భారతదేశాన్ని మోసగించారు అని రాహుల్ ట్వీట్ చేశారు. రాఫెల్ ఒప్పందంలో జరిగిన భారీ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ ప్రధాని, రక్షణశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తమ పదవులకు రాజీనామా చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. రాఫెల్ విమానాల తయారీలో భాగస్వామిగా రిలయన్స్ డిఫెన్స్‌ను ఎంపిక చేసుకోవాలని భారత ప్రభుత్వమే డసో ఏవియేషన్ సంస్థకు సూచించిందని హోలన్ చెప్పినట్లు ఫ్రెంచి పత్రిక మీడియా పార్ట్ వెల్లడించిన విషయం తెలిసిందే. దీని కారణంగా దేశంలో రాజకీయ దుమారం రేగింది. హోలన్ వ్యాఖ్యలపై రాహుల్ వెంటనే స్పందించారు. ప్రధాని స్వయంగా రహస్య పద్ధతుల్లో సంప్రదింపులు జరిపి ఒప్పందాన్ని మార్చారు. హోలెన్ పుణ్యమా అని మనం ఈ విషయాన్ని తెలుసుకున్నాం అంటూ రాహుల్ గత రాత్రి మోదీపై విమర్శలు చేశారు.

## పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పాల్సిందే : ఆర్మీ చీఫ్

వేయాలన్నారు.

పాకిస్థాన్ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్ చేసిన చర్చల ప్రతిపాదనను భారత ప్రభుత్వం మొదట అంగీకరించింది. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ సమావేశాల నేపథ్యంలో న్యూయార్క్‌లో భారత్-పాక్ విదేశాంగ మంత్రుల సమావేశానికి సమ్మతించింది. కానీ జమ్మూ-కశ్మీరులో పోలీసు సిబ్బందిని ఉగ్రవాదులు దారుణంగా హత్య చేయడం, ఉగ్రవాది బుర్హాన్ వానీ పేరు మీద పాకిస్థాన్ ప్రభుత్వం తపాలా బిళ్ళలను విడుదల చేయడం వంటి సంఘటనలపై స్పందిస్తూ చర్చలను భారత ప్రభుత్వం రద్దు చేసింది. ఈ నిర్ణయంపై ఇమ్రాన్ ఖాన్ ఓ ట్వీట్‌లో స్పందిస్తూ శాంతి చర్చలు పునరుద్ధరించాలంటూ తాను ఇచ్చిన పిలుపుపై భారత్ దురహంకారపూరితంగా స్పందించిందని ఆరోపించారు. భారత్ ప్రతికూల స్పందనపై తీవ్ర నిరాశకు గురయ్యానన్నారు. ఉన్నత పదవులు చేపట్టిన తక్కువ స్థాయి వ్యక్తులను చాలామందిని చూశానని, విశాల ప్రపంచాన్ని చూడగల దార్శనికత వారికి ఉండదని పేర్కొన్నారు.

## హెచ్ 1బీ భాగస్వాములకు కష్టకాలం!

సర్కార్ ప్రకటించింది. అయితే, కొన్ని కారణాల వల్ల దీన్ని వాయిదా వేసింది. గత జూన్‌లోనూ దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా.. మరికొంతకాలం వాయిదా వేసింది. అయితే రద్దు ప్రతిపాదనపై హోంల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్(డీహెచ్ఎస్) సీనియర్ యంత్రాంగం పరిశీలనలు చేసిందని.. తదుపరి సమీక్ష కోసం అమెరికా పౌర, వలస సేవల సంస్థ(యూస్‌సీఐఎస్)కు పంపినట్లు డీహెచ్ఎస్ తెలిపింది. అందువల్లే నిర్ణయం తీసుకోవడం ఆలస్యమవుతోందని డీహెచ్ఎస్ ఫెడరల్ కోర్టుకు వెల్లడించింది. హెచ్4 వీసాదారుల పని అనుమతిని రద్దు చేస్తే ఎక్కువగా నష్టపోయేది భారతీయులే. 2017 డిసెంబరు 25 నాటికి 1,26,853 మంది హెచ్4 వీసాదారులకు యూఎస్‌సీఐఎస్ పని అనుమతిని కల్పించింది. వీరిలో 93శాతం మంది భారత్‌కు చెందినవారే. ఇక ఐదు శాతం మంది చైనా దేశస్థులు ఉన్నారు. ఒకవేళ వీరికి పని అనుమతిని రద్దు చేస్తే హెచ్-1బీ వీసాదారులు ఒక్కరి వేతనంతోనే కుటంబాన్ని నడపాల్సి ఉంటుంది. అమెరికాలో అది సాధ్యం కాని పని అని కొందరు డెమోక్రటిక్ పార్టీ నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# విజయవాడ వారి ఆర్‌డిసి ఫుడ్‌కోర్టు ప్రారంభం



మాధవధార : విజయవాడ వారి ఆర్‌డిసి ఫుడ్‌కోర్టును ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, నగర ట్రాఫిక్ ఎసిపి కె. ప్రభాకర్‌రావులు మాధవస్వామి కల్యాణ మండపం ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హోటల్ మరింత అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. కస్టమర్సుకు అనుగుణంగా ఉండే నాణ్యమైన ఫుడ్‌ను అందించాలని ఆయన కోరారు. ఆర్‌డిసి ఫుడ్ కోర్టు అధినేతలు జివిఎస్. ప్రసాదరావు, ఎం.విజయకుమార్ మాట్లాడుతూ ఉదయం నుండి టిఫిన్స్, ఫాస్ట్ ఫుడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ ఫుడ్స్, చాట్ నిత్యం కస్టమర్సుకు అందుబాటులో వుంటాయని తెలిపారు. దీంతో పాటు కేటరింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. కస్టమర్లకు అనుగుణంగా అన్ని రకాల ఫుడ్ ఐటమ్స్ అందుబాటులో వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర యువత కార్యదర్శి సనపల వరప్రసాద్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిధులను సద్వినియోగ పరచుకోండి

## ప్రజాప్రతినిధులకు సూచించిన మంత్రి అయ్యన్న పాత్రుడు

నర్సీపట్నం : ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలని నియోజకవర్గ ప్రజాప్రతినిధులకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు దిశానిర్దేశం చేశారు. శనివారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ సమన్వయ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన యువ నేస్తం నిరుద్యోగ భృతి గురించి అందరికీ తెలియజేయాలన్నారు. నియోజకవర్గంలో ఆన్లైన్ దరఖాస్తులను ఉచితంగా పంపిస్తున్నారని, నిరుద్యోగ యువకులకు ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం ద్వారా అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను గూర్చి కూడా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం మంజూరైన 4 బిసి కళ్యాణ మండపాలతో పాటు రెండు కాపు కళ్యాణ మండపాలు మంజూరయ్యాయని మరో నాలుగు కళ్యాణ మండపాల ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మారుమూల శివారు గ్రామాలకు సౌరశక్తితో పనిచేసే బోరుతో తాగు నీటి ట్యాంకులు, పెద్ద గ్రామాలకు తాగునీటి పథకాలు మంజూరు చేశామన్నారు. అధికారులతో మాట్లాడి వెంటనే వాటిని పూర్తి చేయాలన్నారు. వివిధ గ్రామాల్లో జరుగుతున్న సంతలకు మౌలిక వసతులు కల్పించేందుకు రూ.15 లక్షలు చొప్పున నిధులు విడుదల చేశామని చెప్పారు. జోగంపేట, వేములపూడిలలో జరిగే పశువుల సంతలకు, మాకవరపాలెం సంతకు తగిన విధంగా షెడ్లు, బోరింగ్‌లు, విద్యుత్తు లైట్లు, పశువులకు దాణా, వాహనం లోనికి ఎక్కించేందుకు ర్యాంపులు, డాక్టర్ గది, మొదలైనవి ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించి ప్రజలకు, రైతులకు అనుకూలంగా వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఓటర్ల జాబితాను పరిశీలన చేసి అర్హులైన వారం దరికీ జాబితాలో తీర్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయకర్త పి.చంద్రమౌళి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు అడిగర్ల అప్పల నాయుడు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రుత్తల చినరమణ, ఎంపిపిలు సుకల రమణమ్మ, శింగంపల్లి సన్యాసి దేముడు, నాయకులు లాలం శ్రీరంగస్వామి, వెంకట రమణ, సూర్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

# ఉపాధి కల్పనకు పరిశ్రమలు స్థాపించడం : జిల్లా కలెక్టర్



విజయనగరం: జిల్లాలో పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టన ఎం. హరిజవహర్‌లాల్ సూచించారు. జిల్లాలో వివిధ పరిశ్రమల స్థాపనకు వివిధ కంపెనీలు చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన రిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా పరిశ్రల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు 1101 మంది దరఖాస్తులు చేసుకునేఅ్నరని గత నెలలో 46 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అనుమతులు మంజూరు కాని మరో 9 దరఖాస్తులతో కలిఇ 55 దరఖాస్తులు పరివీలించి 39 పరిశ్రమలకు అనుమతులు మంజూరుచేయడం జరిగిందని తెలిపారు. తద్వారా 742 మందికి ఉపాధి అవకాశాలు వస్తున్నాయన్నిరు. మిరాకిల్ యశస్వి మోడరన్ రైస్‌మిల్లు దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని తెలిపారు. మిగిలిన 14 దరఖాస్తులలో కాలుషకచ నియంత్రణ మండలి వద్ద 11, పంచాయత్, డి.టి.సి.పి, గ్రౌండ్ వాటర్ శాఖల వద్ద ఒకొక్కక్క దరఖాస్తు పెండింగ్‌లో ఉందన్నారు. 20 పరిశ్రమలకు సంబంధించి ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ, పవర్ చార్జీలు, వడ్డీ రాయితీల క్రకింద 18 లక్షల రూపాయలు అందించడానికి అంగీకరించించామని తెలిపారు. ఎం.ఎస్.ఎం.ఇ పార్కుల క్రింద ఎస్.కోట, నెల్లిమర్ల, బొబ్బిలి, కురుపాం నియోజక వర్గాల్లో గల కొత్తవలస మండలం బలిఘట్టం, పి.రేగ మండలంలో జి.చోడవరం, రామబధ్రపురం మండలం కొట్టక్కి, కురుపాం మండలం టెకరకండి ప్రాంతాల్లో భూ బదలాయింపు వెంటనే చేయాలని ఆయా తహసిల్దాలను ఆదేశించారు.

**డి.ఐ.సి అధ్వాన్నం:** ఒక ఎకరంలో ఏర్పాటైన జిల్లా పరిశ్రమల కేంద్రం మరియు ఎపిఎస్ఐడిసి కార్యాలయాల సముదాయం అధ్వాన్న స్థితిలో ఉన్నాయని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

మురుగు, చీకటి మయం, అపరిశుభ్రత అక్కడ కన్పిస్తుం దని చెప్పారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ జె.వి.మురళి, డిఐసి జి.ఎం. ఉదయ భాస్కర్, డి.పి.ఓ సత్యనారాయణ, గనుల శాఖ ఏడి, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# సింహాచలం గురుకుల పాఠశాలలో ఏపీ సీఎం కప్ జిల్లా జట్ల ఎంపిక



విశాఖపట్నం: సింహాచలం అడివివరం గురుకులపాఠశాలలో ఆంధ్రప్రదేశ్ సిఎం కప్ కి అండర్ నైన్ టీన్ బాయ్స్ గర్ల్స జిల్లా జట్లను కోకో మరియు హ్యాండ్బాల్ క్యాటగిరీ కి సంబంధించి ఎంపిక అడివివరం పాఠశాలలో మిగతా క్యాటగిరీస్ హ్యాండ్బాల్ షటిల్ క్రికెట్ జట్ల ఎంపిక విశాఖ బుల్లయ్య కాలేజ్ లో జరుగుతున్నాయని ఇక్కడ జిల్లా టీం ని ఎంపికచేసి రాష్ట్ర టోర్నమెంట్ కి పంపిస్తామని అక్కడ ఎంపికయిన వారిని నేషనల్ కి పంపిస్తామని ఈ ఎంపిక కార్యక్రమానికి విశాఖపట్నం అన్ని కళాశాలలనుంచి విద్యార్థులు పాల్గొంటున్నారని సోషల్ వెల్ఫేర్ దేవరాపల్లి జూనియర్ కాలేజీ పీ డీ ,కో కో అండర్ నైన్ టీన్ బాయ్స్ సెలక్షన్ కమిటీ సభ్యుడు సాగర్ తెలిపారు ఈ కార్యక్రమంలో బుల్లయ్య కాలేజీ పీడీ చక్రవర్తి మరియు గురుకులుపాఠశాల ప్రిన్సిపల్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారిని వివిధ ప్రముఖులు దర్శించుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ మరియు తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం టీడీపీ ఎ మ్మెల్యే తోట త్రిమూర్తులు మరియు లా సెక్రటరీ సి దుర్గాప్రసాద్ మొదలుగు ప్రముఖులు శనివారం దర్శించుకున్నారు. వీరికి ముందుగా ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ అధికారులు స్వాగతం పలుకగా అంతరాలయం అర్చకస్వాములు ప్రత్యేక అర్చనలు జరుపగా అనంతరం కప్పస్తంబ ఆలింగనం చేసుకోగా బేడామండపం లో వైదికాశీర్వచనం పలుకగా అధి కారులు వీరికి అప్పన్న చిత్రపటం మరియు ప్రసాదం అంద జేశారు.



**భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వేదుల దక్షిణామూర్తి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక పార్టీ తనపై కలిగిన నమ్మకానికి ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా పనిచేస్తాను అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కన్నాలక్ష్మీనారాయణ గురుతుల్యులుపి.వి చలపతి రావు కి మరియు మరియు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పి వి న్ మాధవ్ కృతజ్ఞతలు తెలియ చేశారు**

# దోమలపై సమరం చేద్దాం - సీజనల్ ఫీవర్స్ అరికడదాం

- నగరంలోని అన్ని గృహాలలో సర్వయిలెన్స్ నిర్వహించండి - ఇంటిలోని నీటి తొట్టెలు, రూఫ్ టాప్‌లు, వాటర్ ట్యాంకులను పరిశీలించండి
- ఫ్రిజ్ వెనుక డ్రిప్ బాక్స్, ఎయిర్ కూలర్‌లలో నీరు, ఫ్లవర్ వాజ్‌లు, మనీప్లాంట్ - కరపత్రాలు అందజేసి చైతన్యవంతం చేయండి
- ప్రతి గృహంలో "హౌస్ కీపింగ్" తరహాలో సర్వే నిర్వహించండి - అన్ని బ్రీడింగ్ పాయింట్స్ గుర్తించి లార్వాలు ధ్వంసం చేయండి
- జ్వరరహిత విశాఖ లక్ష్యంగా ప్రజలు సహకరించాలి - స్పెషల్ శానిటైజేషన్‌ను విజయవంతం చేయండి : **- కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం : జివియంసి పరిధిలో సెప్టెంబరు 22, 23 తేదిలలో నిర్వహించే స్పెషల్ శానిటైజేషన్ ను విజయవంతం చేయాలని కమిషనర్ హరినారాయణన్ పిలుపునిచ్చారు. రెండవజోన్ 12వ వార్డు, నాలుగవజోన్ 32వ వార్డులో డెంగూ సోకిన గృహాలను సందర్శించి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్వరం ఉంటే తక్షణం పరీక్ష చేయించాలని చికిత్స చేయించుకోవాలని హితవు పలికారు.జివియంసి సర్వయిలెన్స్, శానిటేషన్, ఐ.ఇ.సి నిర్వహిస్తుందని పేర్కొన్నారు. సకాలంలో ముఖ్యమంత్రి ఆరోగ్యకేంద్రం, ప్రైవేటు ఆసుపత్రి, కె.జి.హెచ్‌లలో రక్తపరీక్ష, ట్రిట్‌మెంట్ తీసుకోవాలని హితవు పలికారు.

నగరంలోని అన్ని గృహాలలో సర్వయిలెన్స్ నిర్వహించాలని, ప్రతి గృహస్తునికి కరపత్రాలు దోమలపై సమరం స్టిక్కర్స్ అతికించి ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. ఇంటిలోని నీటి తొట్టెలు, రూఫ్‌టాప్‌లు, వాటర్ ట్యాంకులను పరిశీలించి లార్వాలు ధ్వంసం చేయాలని సూచించారు.

అనంతరం ఆరవజోన్‌లో పర్యటించి జ్వరపీడితులను పరామర్శించి పలు సూచనలు చేశారు. సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్, ప్రత్యేక అధికారి అదనపు కమిషనర్ (ఫైనాన్స్) విజయ మనోహర్, జోనల్ కమిషనర్లు పి.నల్లనయ్య, యస్.రమణమూర్తి, సత్యనారాయణ, ఇ.ఇ లు కేశవరెడ్డి, వెంకటి, ఏ.యం.ఓ.హెచ్‌లు డా.మురళీ మోహన్, డా.లక్ష్మితులసి, వార్డు ప్రత్యేక అధికారి మరియు డిసిపి ప్రభాకర్, బయాలజిస్టు పైడిరాజు, మలేరియా అధికారి రామచంద్ర, జోనల్ సిబ్బంది, మలేరియా సిబ్బంది, సాధికార మిత్రలు, జివియంసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



*జవీ రిలీ ఫండ్ ద్వారా విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గణబాబు 68 వర్డ్,నేతాజీ వీధి, గోపాలపట్నం చెందిన. దీ. సంతోష్ కుమార్ కు వైద్య ఖర్చుల నిమిత్తం. 1,50,000/- ప్రొసీడింగ్ కాపీ ను అందించారు. ఈ కార్యక్రమంలో లో టిడిపి జిల్లా నాయకుడు ఖ.బాలసుబ్రహ్మణ్యం, వార్డు నాయకులు. ఉమా, కొల్లి అప్పారావు. మొదలగున్నవారు పాల్గొన్నారు.*

**34 వార్డులో అన్నదానం ముఖ్య అతిథిగా పాల్గొన్న కె.కె.రాజు**

**గణేష్ నవరాత్రుల సందర్భంగా 34వ వార్డు భవాని యూత్ ఫ్రెండ్స్ అక్కయ్యపాలెం చీ౨-5 మరియు లక్ష్మినారాయనపురం-2 యువజన ఫౌండేషన్ యూత్ నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వైస్సార్ కాంగ్రెస్ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కె కె రాజు, మరియు పార్టీ నాయకులు చొక్కాకుల వెంకటరావు, 34వ వార్డు ప్రెసిడెంట్ పి.రమణ, పట్నాయక్ , ఆళ్ళ శివ గణేష్ సన్ని , రామారావు, తదితరలు పాల్గొన్నారు.**



## ఎస్సీ యువకులకు రుణాలకు ఆన్‌లైన్‌లో
# దరఖాస్తులు చేసుకోవాలి

నర్సీపట్నం : 2018-2019 ఆర్థిక సంవత్సరం లో నాన్‌బ్యాంకింగ్ స్వయం ఉపాధి పథకాల కొరకు ఏ ఉపాధి లేని నిరుద్యోగ ఎస్సీ యువతీయువకుల రుణాలు పొందుటకు దరఖాస్తుల కోసం http.apobmms.cgg.gov.in వెబ్‌సైట్ తెరవడం జరిగిందనిఎంపిడిఒ జయమాధవి అన్నారు. ఎన్ఎస్ఎఫ్‌డిసి, ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి పథకాలు, మైనర్ ఇరిగేషన్, విద్యుద్దీకరణ, లెదర్ వర్కర్లు (ఎఫ్ & టి), బాండెడ్, లేబర్, జోగిన్స్ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తుదారుని వయస్సు 2౹50 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. విశాఖజిల్లా నివాసులై ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మీ సేవా ద్వారా పొందిన కుల, ఆదాయ, నివాస దృవపత్రాలు, ఫొటో కలిగి ఉండాలన్నారు. సంవత్సర ఆదాయం పట్టణ పరిధిలో రూ.1,03,000లు గ్రామీణ పరిధిలో రూ.81,000లు మించరాదన్నారు. ట్రాన్స్‌పోర్ట్ సెక్టారు పథకాలకు డ్రైవింగ్ లైసెన్స్, బ్యాడ్జి తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. రేషన్ కార్డు ఆధారంగా ఒక కుటుంబం నుడి ఒక్కొక్కరి మాత్రమే సబ్సిడి ఇవ్వబడునన్నారు. రేషన్ కార్డు ఆధారంగా ఒక కుటుంబం నుండి ఒక్కరికి మాత్రమే సబ్సిడి ఇవ్వబడునని తెలిపారు. ఎన్ఎస్ఎఫ్‌డిసి పథకాలకు కనీస విద్యార్హత 10వ తరగతి ఉత్తీర్ణులు, ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి, సఫాయికర్మచారీ పథకానికి సఫాయికర్మచారీ ధృవీకరణ పత్రం కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు చేసిన వారు ప్రకటించిన తేదీల్లో ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. పథకాలకు ఎంపికైన నిరుద్యోగ ఎస్సీ విద్యావంతులు ప్రభుత్వ ఉద్యోగి ష్యూరిటీలను, అన్ని ఒరిజినల్ దృవపత్రాలను ఇవ్వాలన్నారు. కావున ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## నెలాఖరు వరకు తపాల జీవిత బీమా మేళా

కొయ్యూరు : తపాలాశాఖ ఆధ్వర్యంలో తపాలా జీవిత బీమా మేళాను నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ నర్సీపట్నం ఐపిఒ టి.రవికుమార్ తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుంచి నెలాఖరు వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ బీమా పాలసీలు చేయించుకోవాలని సూచించారు.

## మా కడుపు కొట్టద్దని రైతులు వినతి

యలమంచిలి రూరల్ : ఎన్నో ఏళ్లుగా తాము సాగు చేసుకొని జీవనోపాధి సాగిస్తున్న భూములను ఖాళీ చేయాలని అటవీశాఖ నోటీసులు జారీ చేయడం అన్యాయమని పలువురు రైతులు అంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నక్కపల్లి మండలం గునుపూడి గ్రామంలో లక్ష్మీదేవి కొండను ఆనుకొని ఉన్న పోడులో సర్వే నెంబరు 24/10లో గల భూమిలో ఆగ్రామానికి చెందిన 150 కుటుంబాలు, జీడి మామిడి పంటలు వేసుకొని, వాటి ద్వారా వచ్చిన ఆదాయంతో కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆయన అన్నారు.

అయితే ఇటీవల అటవీశాఖ అధికారులు, కొండ ప్రాంతంలో గల భూముల వద్దకు వచ్చి తమను తొలగిస్తామంటున్నారు. అదే జరిగితే తాము వీధిన పడతామని ఆందోళన వ్యక్తం చేశారు.



*వినాయక చవితి మహోత్సవల్లో భాగంగా విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని 28వ వార్డ్ అల్లిపురం, అమ్మవారివీది లో కొలువైవున్న శ్రీ శ్రీ శ్రీ సిద్ధివినాయక ఆలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రార్యక్రములో వార్డ్ అధ్యక్షుడు రంది గోపాలకృష్ణ, ఆలయ ధర్మకర్త పచ్చిరిపల్లి రాము, పుతి కృష్ణారెడ్డి, నీలపు అయ్యప్ప, పాల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.*

# గిరిజనుల సమస్యలపై జనసేన దీక్ష




రావికమతం : మండలంలో గల చీమలపాడు పంచాయతీలు గల గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని చోడవరం నియోజకవర్గ జనసేన నాయకులు పివిఎస్ఎన్.రాజు ఆధ్వర్యంలో శనివారం ఒక్క రోజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గత నాలుగు రోజులు క్రితం ఇక్కడి సమస్యలపై అధికారులు స్పందించ కపోతే ఉద్యమం చేపడతానని హెచ్చరించినా స్పందన లేకపోవడం ఈ దీక్షకు పూనుకున్నామన్నారు. అధికార పక్షానికి చెందిన నాయకులు అధికారులు నిబంధనలకు విరుద్ధంగా గ్రానైట్ క్వారీలు మంజూరు చేశారన్నారు. దీని వలన కళ్యాణపులోవ కాలువల్లో వ్యర్థాలు చేరి జలాశయంలో నీరు అడుగంటుపోయిందన్నారు. కొత్తకోట నుంచి రొచ్చుపనుకు వరకు ఉన్న 14కిలో మీటర్ల రోడ్డు శిథిలమైందన్నారు. పంచాయతీ గల 17 గ్రామాలకు రక్షిత మంచినీరు, రోడ్డు, నిర్మాణ, వైద్యంతో పాటు ఉపాధి అవకాశం కల్పించాలన్నారు. జలాశయం పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రానైట్ క్వారీలు వెంటనే రద్దు చేయాలన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజనులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

రోలుగుంట : అందరూ చదువుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనే విద్యావకాశాలను కల్పిస్తుందని రోలుగుంట జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు ఈరెల్లి అప్పారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏ పాఠశాలలోనూ చదవి ఉండకపోయినా రాయడం, చదవడం వచ్చిన వారి కోసం పది ఇంటర్ ఓపెన్ స్కూల్ పరీక్షలు విద్యాశాఖ నిర్వహించనుందన్నారు. ఆసక్తి కలిగిన వారు మూడు పాస్ ఫొటోలు, పుట్టిన తేదీ, దృవపత్రం దరఖాస్తుకు జతపరిచి తమ పాఠశాలకు అందజేయాలని ఆయన సూచించారు.

## 24న నర్సీపట్నంలో విశ్వబ్రాహ్మణుల భారీ ర్యాలీ



రావికమతం : ఈ నెల 24న నర్సీపట్నంలో విశ్వబ్రాహ్మణుల సమస్యలపై భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పెదపాటి గోవిందరావు తెలిపారు. శనివారం కొత్తకోటలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు అన్ని పార్టీలు విశ్వబ్రాహ్మణులకు హామీలు ఇవ్వడమే గానీ వాటి అమలులో పాలకులకు దృష్టి పెట్టడం లేదన్నారు. విశ్వబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశ్యంతోనే ఈ నెల 24న నర్సీపట్నంలో జరిగే భారీ ర్యాలీకి జిల్లా నలుమూలల నుంచి విశ్వబ్రాహ్మణులు తరలిరావాలని ఆయన కోరారు.

# మల్కాపురంలో ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం

## డెంగ్యూ, మలేరియా వ్యాధులపై అవగాహన

విశాఖపట్నం : రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి శనివారం 48వ వార్డు మల్కాపురం ప్రకాశ్ నగర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణకు ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు రోగులకు వైద్యసేవలు అందించారు.పరిసరాల పరిశుభ్రత వలన కలగే ప్రయోజనాలను వివరిస్తూ స్థానికులకు పలు సూచనలు ఇచ్చారు.ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీల సమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా శనివారం దంత పరీక్షలు 200 మందికి, కంటి వైద్య పరీక్షలు 230 మందికి, స్త్రీ సంబంధిత పరీక్షలు 200 మందికి, సాధారణ పరీక్షలు 250 మందికి నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెంటకోట అప్పలనాయుడు, పెంటకోట దుర్గ, పి.రాము లేళ్ళ కోటేశ్వరావు, ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, శంకరావు పాల్గొన్నారు.

# కన్న సమావేశానికి బయలుదేరిన బిజెపి నాయకులు

నాతవరం : శనివారం అనకాపల్లిలో జరుగు బిజెపి శ్రేణుల సమావేశానికి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కన్నాలక్ష్మీనారాయణ రానున్న నేపథ్యంలో బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు పేరూరి బుల్లిదొర ఆధ్వర్యంలో సుమారు 50 మంది పైగా బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో బయలుదేరివెళ్లారు.

ఈ కార్యక్రమంలో మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు సత్యకళ, మహిళా నాయకులు నడిగట్ల లక్ష్మి, నాయకులు సూరిబాబు తదితరులు పాల్గన్నారు.

**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నేవల్ డాక్‌యార్డ్, విశాఖపట్నం**
**(టెలిఫోన్ నెం. 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**టెండరు నోటీసు**

**కోటింగ్ నెం: ఆర్‌పివైపి/ఆర్‌టిసి/18-19/076**

1. ఎన్‌డి(వి) వద్ద ఎమ్ఎఫ్ఎబి విభాగము కొరకు హైడ్రాలిక్ మూడు రోలర్ ప్లేట్ బెండింగ్ యంత్రపు సరఫరా, ఇన్‌స్టాలేషన్, టెస్టింగు మరియు కమీషనింగు కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

2. టెండరు డాక్యుమెంట్లను మేనేజర్ వారి కార్యాలయం కాంట్రాక్టుల నిర్వాహణ, నేవల్ డాక్‌యార్డు, విశాఖపట్నం వారి నుండి పొందవచ్చును. లేదా వెబ్‌సైట్ **www.defproc.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకుని కూడా పొందవచ్చును. డౌన్‌లోడ్ చేసుకున్న టెండరు డాక్యుమెంట్లతో పాటు **రూ. 1,07,600/-(ది అడ్మిరల్ సూపరిటెండెంట్, విశాఖపట్నం వారి పేరు మీద)** ఏదైనా జాతీయ బ్యాంకు నుండి జారీ చేయబడిన డిమాండ్ డ్రాఫ్టను జతపర్చాలి. ఎఎస్‌డి,నేవల్ డాక్‌యార్డు, విశాఖపట్నం వారి పేరు మీద తీసిన డి.డి.ని టెండరు డాక్యుమెంట్‌తో జతపర్చాలి.

3. అన్ని విధాలుగా పూర్తి చేసిన సీలు వేయబడిన టెండర్లను విశాఖపట్నం నేవల్ డాక్‌యార్డు యొక్క విజయనగర్ గేటులో అమర్చిన **"ఎంవైపి"** గా మార్కు చేయబడిన టెండరు బాక్సులో వేయాలి. లేదా డిస్ట్రిబ్యూటర్ ద్వారా పంపించదలచిన వారు కార్యాలయానికి **06 అక్టోబరు,18 (ఉ. 18.30 గం.లు)**లోపు చేరేటట్లు పంపించాలి.

**davp 10702/11/0098/1819** **డిజిఎం(ఆర్‌పి)**

# విజయభాను

## సంపాదకీయం

### నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

సాధారణంగా మహిళలు తమపై లైంగికదాడి జరిగిందని ధైర్యంగా ఆరోపణలు చేయడానికి జంకుతారు. లైంగికదాడికి గురైన వారిని బాధితురాలిగా చూసి సాంత్వన కలిగించడానికి బదులు, అవమానకరంగా చూస్తారనే భయం వల్ల చాలా లైంగిక నేరాలు వెలుగులోకి రావు. లైంగికదాడి గురైన మహిళ శీలంపై అనుమానం కలిగే ఆరోపణలు చేయడం ద్వారా అవతలిపక్షం తమ వాదనను నెగ్గించుకోవడానికి ప్రయత్నిస్తుంది. కేరళ నన్ విషయంలోనూ ఇటువంటి ధోరణే కనిపిస్తున్నది. కేరళలోని ఒక నన్ తనపై బిషప్ (క్రైస్తవ మతాధికారి) లైంగికదాడికి పాల్పడ్డారంటూ చేసిన ఆరోపణపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదాసీన వైఖరి విమర్శలకు తావిస్తున్నది. లైంగిక దాడికి పాల్పడిన జలంధర్ బిషప్ ఫ్రాంకో ములక్కల్‌పై చర్య తీసుకోవాలంటూ 43 ఏండ్ల వయసుగల ఈ బాధితురాలికి మద్దతుగా మరికొందరు నన్‌లు కూడా హైకోర్టు బయట నిరసన ప్రదర్శన సాగిస్తున్నారు. 2014లో బిషప్ తనను అధికారిక విషయాలు చర్చించడానికంటూ పిలిపించి లైంగికదాడికి పాల్పడ్డారనీ, ఆ తర్వాత రెండేండ్లపాటు తనపై పదమూడు సార్లు లైంగిక దాడి జరిగిందని బాధితురాలు ఆరోపించారు. కానీ ఈ ఆరోపణలను బిషప్ తిరస్కరించారు. ఆమెకు ఒక వివాహితుడితో లైంగిక సంబంధం ఉందనీ, అతడి భార్య ఫిర్యాదు మేరకు ఈమెను విచారించానని ఆయన అంటున్నారు. తాను ఈ ఫిర్యాదుపై విచారణ చేపట్టినందుకే కక్షతో తనపై ఈ లైంగికదాడి ఆరోపణలు చేస్తున్నదని ఆయన అంటున్నారు. బిషప్, నన్ ఇరువురూ గౌరవప్రదమైన వ్యక్తులు. వారిపట్ల సమాజంలో ఆరాధనాభావం ఉంటుంది. ఈ వివాదంలో దోషులెవరనేది దర్యాప్తు పూర్తయి, న్యాయస్థానం తీర్పు ఇస్తే కానీ తెలువదు. కానీ తనపై లైంగికదాడి జరిగిందని ఒక స్త్రీ ఆరోపించినప్పుడల్లా ఆమె పట్ల సమాజం, చట్టబద్ధ సంస్థలు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉంటున్నది. కేరళ నన్ విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం, ఇతర పెద్దలు వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు వెలువడుతున్నాయి. లైంగికదాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న బిషప్‌ను ఆ పదవి నుంచి తప్పించి, దర్యాప్తు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని బాధితురాలు, ఆమెకు మద్దతు ఇస్తున్న నన్‌లు కోరుతున్నారు. కానీ ఇప్పటివరకు మత సంస్థ ఆయనపై చర్య తీసుకోలేదు. పైగా బిషప్‌కు వ్యతిరేకంగా బయ టిశక్తులు కుట్ర పన్నుతున్నాయనే ఆరోపణ మత సంస్థ వర్గాల నుంచి వెలువడింది. సీనియర్ మతాధికారులకు ఈ ఉదంతంలో తమదైన అభిప్రాయం ఉండవచ్చు. దానిని విమర్శించే వారూ ఉండవచ్చు. ఆయనపై చర్య తీసుకోవడమనేది మత సంస్థకు సంబంధించిన అంశం. కానీ నేరం జరిగింది మన దేశంలో. ఇక్కడ చట్టబద్ధపాలన సాగుతున్నది. ప్రభుత్వం, న్యాయవిచారణ వ్యవస్థ ఉన్నాయి. ఈ వ్యవస్థలు నిష్పక్షపాతంగా పనిచేయాలె. కానీ నన్ తనపై లైంగికదాడి జరిగిందని పోలీసులకు జూన్ 27వ తేదీన ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన రెండున్నర నెలలు గడిచినా ఇప్పటి వరకు పోలీసులు బిషప్‌ను అరెస్టు చేయలేదు. బిషప్‌ను ఒక్కసారి మాట వరుసకు విచారించి, బాధితురాలిని మాత్రం పదిసార్లు ప్రశ్నించడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమనే ఆరోపణలు వినబడుతున్నాయి. బాధితురాలిని అదేపనిగా ఇంటరాగేట్ చేయడం ద్వారా ఆమె వివరణల్లో తేడాలుంటే, దొరుకబట్టి కేసును బలహీనపరిచే ఉద్దేశం ఉందని అంటున్నారు. ఈ కేసు విషయంలో తీసుకున్న చర్యలేమిటో చెప్పాలని హైకోర్టు ఆదేశించవలసి వచ్చింది. తదుపరి విచారణ ఈ నెల పదమూడవ తేదీన ఉన్న నేపథ్యంలో, ఒకరోజు ముందే పోలీసుల్లో కదలిక కనబడ్డది. బుధవారం నాడు ఆరు గంటల పాటు ఉన్నత స్థాయిలో తర్జనభర్జనలు జరిపి బిషప్‌ను ఈ నెల పందొమ్మిదవ తేదీన దర్యాప్తు బృందం ముందు హాజరుకావాలని ఆదేశించారు. సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం రాజకీయంగా దెబ్బతింటామనే భయంతో మతాధికారిపై చర్య తీసుకోవడానికి సిద్ధంగా లేదనే విమర్శలున్నాయి. కానీ ఈ ఉదంతాన్ని కూడా లైంగికదాడి ఆరోపణగా చూడాలే తప్ప, మతకోణంలో కాదు. బాబాలు, స్వామీజీలు, బిషప్‌లు-ఆరోపణలు ఎవరిపై వచ్చినా చట్టప్రకారం చర్య తీసుకోవలసిందే. బిషప్ ప్రాబల్యం, ధనబలం వల్ల రాజకీయ వర్గాలు, పోలీసు యంత్రాంగం ఆయనకు వ్యతిరేకంగా వ్యవహరించలేక పోతున్నాయని నన్‌లు ఆరోపిస్తు న్నారు. ఒక మతాధికారిపై సాధారణ నన్ ధైర్యం గా ఆరోపణలు చేయడం అంత సులభం కాదు. మతాధికారులపై లైంగికదాడి ఆరోపణలు రావడం ప్రపంచ వ్యాప్తంగా ఉన్నది. కేరళలో కూడా ఇటువంటి ఆరోపణలు కొత్త కాదు. 1992 నాటి సిస్టర్ అభ యహత్యోదంతం ఇప్పటికీ ఎటూ తేలలేదు. తాజా కేసులో నన్ ఆరోపణలపై ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించినప్పుడే, మహిళలు తమపై దాడులను ధైర్యంగా వెల్లడించగలుగుతారు.

### మీ ఆరోగ్యం నా బాధ్యత... రెల్లివిధి మహిళలకు హామి ఇచ్చిన డాక్టర్



గ్రేటర్ విశాఖ 21 వ వార్డ్ లో గ్రామదేవత ఆయన శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయంలో వైకాపా దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం ఎస్. ఆర్. కే.ఏఫ్. సి బాయ్స్ ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ వార్డ్ మహిళల కోరిక తో ఆప్రాంతంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఎర్పాటు చేస్తామని డాక్టర్ హామీఇచ్చారు.



పేద ప్రజలకు అన్నదానం చేయటం చాలా మంచిదని యువత ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందియం అని ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్సార్ కాంగ్రెస్ ఉత్తర నియాజక సమన్వయకర్త KK రాజు మరియు 39వ వార్డ్ వైస్సార్ కాంగ్రెస్ అధ్యక్షులు నంబాల్లా ఈశ్వరరావు అన్నారు. గురువారం గాంధీ నగర్ లో యువసేన కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అదే విధంగా మాధవధార లో గల వుడా క్వార్టర్స్ లో క్రేజీ గైస్ కమిటీ ఆధ్వర్యంలో Airport Zone పోలీసులకు ఘనంగా సన్మానించారు. అలాగే భారీ అన్న సంతర్పణ కార్యక్రమం కూడా జరిపారు. ఈ సందర్భంగా 39వ వార్డ్ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబాల్లా ఈశ్వర రావు మాట్లాడుతూ అన్నిదానాలు కన్నా అన్నదానం గొప్పదని పేర్కొన్నారు.





స్థానిక నరసింహనగర్‌లో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాల్లో భాగంగా శనివారం భారీ గణేష్ లడ్డును (25 కేజిలా) దక్షిణ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త పైడి వెంకటరమణమూర్తికి అందజేస్తున్నమాస్టార్ మురళీ ఈషాంత్‌రెడ్డి,

## కవి సమయం

### నకిలీ ప్రేమ

యువత అంతా ప్రేమ అనే దీపం చుట్టూ
మిణుగురు పురుగుల వలే భ్రమణం
కని పెంచిన తల్లిదండ్రులను సైతం మోసం చేస్తూ
విద్య,విజ్ఞానాలను పంచే సరస్వతి ఆలయాలను
ప్రేమ కార్యాల పేరిట అపవిత్రం చెయ్యడం ఎంత ఘోరం ?
వీరిది ప్రేమ కాదు , ఇన్ ఫాచ్యుయేషన్ మాత్రమే
అశాశ్వతమైన శారీరక అందాల ఆకర్షణలో పడి
అదే ప్రేమనే భ్రమలో బ్రతుకుతూ
విలువైన కాలాన్ని, శక్తినీ వృథా చేసుకుంటూ
కలల ప్రపంచంలో బ్రతకడం బాధాకరం
విలువైన నిజాన్ని తెలుసుకున్న నాటికి
స్వప్న సౌధం కూలిపోయి భవిష్యత్తు
అంధకార బంధురమై అంతా అగమ్యగోచరం గా అనిపించును
అప్పటికే చేజారిపోయిన జీవితాన్ని చూసుకుంటూ
దు:ఖించడం తప్ప చేయగలిగిందేమియూ లేదు.

కవిత రచన :
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : భాద్రపద; తిథి: చతుర్ధశి పూర్తి, శతభిషం రా.9.59; రా.తె.వ.4.53ల | ఆదివారం 23-09-2018

**మేషం** : ఇతర దేశాలు వెళ్లేందుకు చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ప్రియతముల రాకపోకలు పెరుగుతాయి. ముఖ్యులలో ఒకరికి వీడ్కోలు పలుకుతారు. మీ సంతానం ఆరోగ్యంలో, విద్యా విషయాల గురించి ఆలోచిస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. ప్రయాణాలలో చికాకులు తప్పవు. కార్మికులకు అధిక శ్రమ, చికాకు, త్రిప్పట తప్పదు. కొన్ని వార్తలు మీకు ఆందోళన కలిగిస్తాయి. **వృషభం** : నూతన వ్యాపారాలు కొనసాగిస్తారు. చేపట్టిన పనులను నిర్విఘ్నంగా పూర్తి చేస్తారు. బంధుమిత్రులలో గుర్తింపు, రాణింపు లభిస్తుంది. స్పెక్యులేషన్ చేసే వారికి మెలకువ అవసరం. సినిమా రంగాల్లోని వారికి సంతృప్తి కానవస్తుంది. పాత సమస్యలు పరిష్కార మార్గంలో నడుస్తాయి. **మిథునం** : మిమ్మల్ని చూసి ఈర్ష్య పడేవారు అధికంగా ఉన్నారని గమనించండి. హోటల్, తినుబండారాల వ్యాపార రంగాలలోని వారికి అనుకూలమైన రోజు కాదు. సంఘంలో గుర్తింపు, రాణింపు లభిస్తుంది. వ్యవసాయ, తోటల రంగాలలోని వారికి కలసివచ్చును. అధికారులతో సంభాషించేటప్పుడు మెలకువ వహించండి. నిర్మాణ పథకాలలో జయం చేకూరును. **కర్కాటకం** :గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. స్త్రీలకు మూలక సమస్యలు తలెత్తవచ్చు, జాగ్రత్త వహించండి. పూర్వపు పరిచయ వ్యక్తుల కలయిక సంతృప్తినిస్తుంది. దైవ దర్శనం చేసుకొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. కళాకారులకు గుర్తింపు లభిస్తుంది. గత స్మృతులు జ్ఞప్తికి వస్తాయి. ఇంజనీరింగ్, వైద్య రంగాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. **సింహం** : ఉద్యోగస్తులకు పురోభివృద్ధి కానవచ్చినా.. కొంతమంది మాటతీరు, కొన్ని వార్తలు మీకు ఆందోళన కలిగిస్తాయి. రాజకీయాలలోని వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించండి. నిర్మాణ పథకాలలో జయం చేకూరుతుంది. భాగస్వామి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. కుటుంబీకుల మధ్య కొత్త కొత్త విషయాలు చర్చకు వస్తాయి. **కన్య** : సాహిత్య సదస్సులలోను, బృంద కార్యక్రమాల్లోనూ పాల్గొంటారు. మీ చుట్టుప్రక్కల వారిలో మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. సిమెంటు, ఇసుక, ఇటుక, తాపీ పనివారికి అభివృద్ధి. ఊహించని ఖర్చులు మీ అంచనాలు దాటినా మిత్రుల సహాయ సహకారాల వల్ల సమసిపోతాయి. నిరుద్యోగులు ఉద్యోగానికై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. **తుల** : కుటుంబ సభ్యుల మధ్య అనురాగ వాత్సల్యాలు పెంపొందుతాయి. ఆర్థిక విషయాలలో చురుకుదనం కానవస్తుంది. ప్రైవేటు సంస్థలలోని వారు, సహకార సంఘాలలోని వారు పనిలో ఏకాగ్రత వహించలేక పోవడంవల్ల అధికారులతో మాటపడాల్సి వస్తుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. అన్ని రంగాలలోని స్త్రీలకు చాలా యోగప్రదంగా ఉండగలదు. **వృశ్చికం** : బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారంలో మెలకువ వహించండి. ఇతరుల అంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోకండి. శత్రువులపై విజయం సాధిస్తారు. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తికరంగా సాగుతాయి. తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కోక తప్పదు. **ధనుస్సు** : క్రీడలపట్ల ఆసక్తి పెరుగుతుంది. విదేశాలు వెళ్లేందుకు చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. స్టాకిస్టులకు, బ్రోకర్లకు, ఏజెంట్లకు అనుకూలం. పారిశ్రామిక రంగంలోని వారికి సంబంధ బాంధవ్యాలు పెరుగుతాయి. బిల్లులు చెల్లించగలుగుతారు. ప్రయత్నాలలో ఒకరి వైఖరి ఆందోళన కలిగిస్తుంది. పూర్వ పరిచయ వ్యక్తుల కలయిక సంతృప్తినిస్తుంది. **మకరం** :నూతన పెట్టుబడులకు అనుకూలమైన కాలం. స్పెక్యులేటర్ రంగంలో వారికి నిరుత్సాహం, క్రయ విక్రయదార్లకు యోగప్రదంగా ఉండగలదు. బంగారు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు అనుకూలమైన కాలం. మీ వ్యక్తిగత విషయాలు బయటికి తెలియ కుండా గోప్యంగా ఉంచండి. ప్రచురణ, పత్రికా రంగంలోని వారికి మందకొడిగా ఉండగలదు. **కుంభం** :మీ అంతరంగిక సమస్య లకు పరిష్కారమార్గం కాన వస్తుంది. ఆర్థిక విషయాలలో ఒక అడుగు ముందుకు వేస్తారు. విద్యా, సాంస్కృతిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. భాగస్వాములు ఆసక్తికరమైన విషయాలను చర్చిస్తారు. ఐరన్, ఆల్కహాల్ వ్యాపారస్తులకు మిశ్రమ ఫలితం. వస్త్ర వ్యాపారస్తులకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **మీనం** :ప్రియతములలో ఒకరికి వీడ్కోలు పలుకుతారు. వాహన చోదకులకు ప్రమాదం జరిగేందుకు ఆస్కారం ఉంది, జాగ్రత్త వహించండి. కాంట్రాక్టర్లకు నూతన ఒప్పందాలు అనుకూలిస్తాయి.

# పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కథలు



## సంకీర్తన

**భా**రత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్ధం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకునేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవించాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుంది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుండేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# అలరించిన నృత్యోత్సవం





విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామ నారాయణంలో లయ లాస్య నాట్యాలయం గావించిన నృత్యోత్సవం ఆహూతులను అలరించింది.

నృత్యదర్శకులు బెల్లాన పైడిరాజు నృత్య దర్శకత్వంలో లాస్య సత్యవర్షశ్రీ, లలిత, సాయి శ్రీజ, మౌనిక, దేవి, మోక్షిత, సరస్వతి తది తర చిన్నారులు మహాగణపతి, ముద్దు గారే యశోద, కొండలలో నెలకొన్న, అఖిలాండేశ్వరి తదితర గీతాలకు నృత్యాన్ని గావించారు.

## పేదల సొంతింటి కల సాకారం చేస్తున్నాం


**- 25వేల ప్రభుత్వ గృహాలు**

**- ఎమ్మెల్యే వాసుపల్లి**



విశాఖపట్నం: పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులున్నా పేదలకు స్వంత గూడు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు వెల్లడించారు. దక్షిణంలోని నిరుపేదల కోసం 25వేల ప్రభుత్వ గృహాలు అందిం చడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బంగారి రవిశంకర్, కేదారి లక్ష్మీ, గుంపిన అప్పలరాజు, చింతకాయల వాసు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రోస్టేట్ గ్రంధి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలి



విశాఖపట్నం: మానవ మూత్రాశయం సమస్యల్లో కీలకమైన ప్రొస్టేస్ట్ గ్రంధి అనారోగ్యాలపై ప్రజలు అవగాహన, నివారణోపాయాలు తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా వుందని ప్రముఖ జెనిటో యూరినరీ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ జి.రవీంద్ర వర్మ అన్నారు. శనివారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో మగవారిలో వయసు పై బడిన కొలది ప్రొస్టేట్ గ్రంధి వ్యాధులు, క్యాన్సర్‌లు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. ఈ క్రమంలో ఈ వ్యాధిపై అవగాహన కల్పించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ సెప్టెంబర్ మాసాన్ని ప్రోస్టేట్ మాసంగా ప్రకటించిందని అన్నారు.

# పూడిమడకలో భారీ అన్న సమారాధన

**వైస్ ఎంపీపీ ఉమ్మడి కాసులమ్మ అప్పారావు ఆధ్వర్యంలో**



అచ్యుతాపురం: వినాయకచవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పూడిమడకలో టీడీపీ నాయకులు, మండల వైస్ ఎంపీపీ ఉమ్మడి కాసులమ్మ అప్పారావు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధనలో 5వేలు మందికి పైగా భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. అయితే వైస్ ఎంపీపీ ఆధ్వర్యంలో 9 సంవత్సరాలుగా వినాయకచవితి ఉత్సవాలను ప్రతి సంవత్సరం తమ ప్రత్యేకతను చాటుతూ అందరి ప్రశంసలు అందుకుంటూ నిర్వహిస్తున్నారు. అలాగే వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలువురు భక్తులు గణపతి మాలధారణలు ధరించారు. ఈ కార్యక్రమంలో వాసుపల్లి అప్పారావు, గనగళ్ళ బాపయ్య, ఉమ్మడి జగన్ తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత

# తెల్లరేషన్‌కార్డు కలిగి ప్రజా సాధికారక సర్వేలో నమోదై ఉండాలి

**- ఆధార్‌కార్డులో మొబైల్ నెంబరు అనుసంధానం అయి ఉండాలి**

**- దరఖాస్తు ఆఖరు తేది సెప్టెంబర్ 30**



విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకంలో భాగంగా అక్టోబర్ 2న ప్రారంభించనున్న ముఖ్యమంత్రి యువనేస్తం పథకానికి సంబంధించి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో అర్హులైన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సంబంధిత అధికారులకు తెలిపారు. శనివారం కలెక్టర్ ఛాంబరులో డిపిఐసి ప్రీలిమనరీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా పిడిడి ఆర్‌డివి కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 30వతేదీ లోపల నిరు ద్యోగులు దరఖాస్తు చేసుకోవల్సి వుంటుందన్నారు. తెల్లరేషన్‌కార్డు కలిగి వుండి ప్రజా సాధికార సర్వేలో పేర్ల నమోదు అయి ఉండి, 22-35 సంవత్సరాల వయస్సు కలిగి పిజి లేదా డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసి ఒక సంవత్సరం అయి వుండాలన్నారు. వారి బ్యాంకు ఖాతా, మొబైల్ నెంబరు, ఆధార్‌కార్డుకు జతచేసి వుండాలన్నారు. ప్రజా సాధికార సర్వేలో తప్పులు వున్నట్లయితే సంబంధిత జివిఎంసి జోనల్ కార్యాలయాలలో గాని, తహశీల్దార్ కార్యాలయాలలో గాని నమోదు చేసుకుని తప్పులు సరిదిద్దుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా.సిరి మాట్లాడుతూ నేటికి సుమారు 5వేలమంది నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. నిరుద్యోగులు తమకు ఇష్టమైన మూడు రంగాలలో ఉద్యోగం పొందేందుకు అవసరమైన శిక్షణ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో సత్యసాయి శ్రీనివాస్, వెంకటరత్నం, దయానిధి, రామలింగరాజు, డా.హరినాథ్, మధుసూదనరావు, గీతం యూనివర్శిటీ ప్రొఫెసర్లు లక్ష్మీప్రసాద్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# అన్నార్తుల్ని ఆదుకోవడంలో సంతృప్తి

**ప్రభుత్వ విప్ గణబాబు**



కంచరపాలెం : అన్నార్తుల్ని ఆదుకోవడంలో కలిగే సంతృప్తి ఇంకెక్కడా దొరకదని పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గణబాబు అన్నారు. ఈమేరకు జీవీఎంసీ 41 వ వార్డు పరిది పాత ఐ .టి.ఐ కూడలి గణేష్ నగర్ వద్ద కుమార్ యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి నవరాత్రి మహోత్సావాల్లో బాగంగా శనివారం మద్యాహ్నం 30 రకాల వంటకాలతో ఏర్పాటు చేసిన మహా అన్న వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హజరై భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ఇంటువంటి ఉత్సవాల పేరిట వేలాది మంది భక్తులకు భోజన సదుపాయం కల్పించి వారి ఆకలిని గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో టీడీపి వార్డు నాయకులు పెంటకోట అజయ్ బాబు , ఉమా , చిన్న , అయప్ప ,తారకేష్ , ప్రతీప్, దుర్గా, కుమార్, మహిళా సభ్యురాలు మామిడి లక్ష్మీ పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# 37వవార్డులో నగరదర్శిని కార్యక్రం



37వార్డు పరిధి లో గల రాంజీ ఏస్టేట్ గ్రామం లో 37 వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు ఆద్వర్యం లో నగర దర్శిని కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం లోముందుగా మలేరియా జ్వరంతో బాధపడుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త జంగం సురేష్ ఇంటికి వెళ్లి పరామర్శించి ,ఆరోగ్యవిషయమై వివరాలు అడిగితెలుసుకున్నారు .అనంతరం ప్రజలు ముఖ్యం గా 35 ,37 వార్డులో గల ప్రజలు నివసిస్తున్న ది కొండవాలు ప్రాంతం కావటం వలన గెడ్డలు ,కాలువలలో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికపుడు తీసివేయకపోవటం వలన దోమలు పెరిగిపోతున్నాయి కాబట్టి జీవీఎంసీ సానిటరీ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికపుడు చెత్తను తొలిగించాలని తెలియజేసారు ,అలాగే వార్డ్ లో గల ప్రజలు కూడా పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ద వహించాలని ,చెత్తను కాలువలలో వేయకుండా సానిటరీ సిబ్బంది ఇంటింటికి ప్రతిరోజు వచ్చినపుడు తడి పొడి చెత్తను వేరుచేసి వారికీ అందచేయాలని లేదంటే చెత్తను వేయుటకు నిర్దేశించిన స్థానం లో వేయాలని తెలియజేసారు. అనంతరం ఇంటింటికి వెళ్లి మనరాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరించి తెలియ జేసే కరపత్రాలను అందజేశారు .ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి ఆవాల నారాయణ స్వామి,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ,మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పంచగ్రామాల భూసమస్యపై శాసనమండలిలో మాట్లాడతా

**ఎమ్మెల్సీ వితపు బాలసుబ్రమణ్యం హామీ**

సింహాచలం : సింహాచలం మరియు చుట్టుప్రక్కల గ్రామప్రజల పంచగ్రామాల భూసమస్య పరిస్కారం కోరుతూ సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘము సీపీఎం సెక్రెటెరీ టివీ కృష్ణంరాజు శనివారం పి డి ఎఫ్ ఫ్లోర్ లీడర్ ఎం ఎల్ సి వితపు బాలసుబ్రమణ్యం గారిని విశాఖ స్టీల్ స్ప్లాంట్ ఆంధ్రకేసరి కల్యాణమండపం లో కలిసి భూసమస్యపై వారికి వివరించి వినతిపత్రం అందజేశారు దీనికి ఆయన స్పందిస్తూ ఈ విషయమై శాసనమండలిలో తప్పకుండా ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వీరితోపాటుగా ఉపాధ్యక్షులు వై కె నాయుడు ,ఎస్ సత్యన్నారాయణ సభ్యులు పి.వీ.గోపాలరావు తదితరులు ఎం ఎల్ సీ ని కలిసిన వారిలో వున్నారు.

## నేడు హోటలియర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ హోటలియర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు సిరిపురం జంక్షన్‌లోని వుడా బాలల థియేటర్‌లో నిర్వహి స్తున్నట్లు వుడా మాజీ ఛైర్మన్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎ.రహమాన్, హోట లియర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తాళ్లూరి సత్యనారాయణ తెలియజేశారు. ద్వారకా నగర్ లోని హోట లియర్స్ అసోసియేషన్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగాక సుమారు 3వేల మంది హోటల్ మర్చంట్లు, అసోసియేషన్‌లో సభ్యత్వం పొందారని వెయ్యిమంది హాజరవుతారని వెల్లడించారు. 1

**DMK ITI (p)**
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: **అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును**
**Sabbavaram, Visakhapatnam (Dt.) 531035**
**Contract: 83090 08289**

**APOSS** (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter (Any group) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

**SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)**
**2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )**
**2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.**
**Sabbavaram, Visakhapatnam (Dt). 531035**
**Contact: 9441426955, 7396221464**

# పిహెచ్‌సి అభివృద్ధికి త్వరలో నిధులు విడుదల

**ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి**



సబ్బవరం : ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి అభివృద్ధికి త్వరలో నిధులు మంజూరు కానున్నట్లు పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తెలిపారు. శనివారం స్థానిక పిహెచ్‌సిలో జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశానికి ఎమ్మెల్యే బండారు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పిహెచ్‌సి నూతన భవన నిర్మాణానికి వసతులకు నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదించామని దీనికి సంబంధించిన జీవో త్వరలో విడుదల కానున్నాదని, దీంతో 10కోట్లు నిధులు కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిధులతో పిహెచ్‌సి నూతన భవన నిర్మాణానికి, అత్యా ధునిక టెక్నాలజీతో కూడిన వసతులను ఏర్పాటు చేస్తామన్నారు. హాస్పిటల్ డవలప్‌మెంటు కమిటీ నుండి రూ.2.60లక్షల రూపాయలతో హాస్పిటల్ అభివృద్ధికి సంబంధించి చిన్న చిన్న మరమ్మతులు పనులు చేయానలి సూచించారు. అలాగే ఆసుపత్రిలో కంప్యూటరఽ ప్రింటరఽ ఏర్పాటు చేసి బ్లెడ్ రిపోర్టర్ ఎప్పటికప్పుడు రోగులకు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. ఎంపీ అవంతి శ్రీనివాసరావు ఒక అంబులెన్స్‌ను త్వరలో ఏర్పాటు చేస్తారని ఆయన తెలిపారు. మండలంలోని అన్ని సబ్ హెల్త్ సెంటర్‌లలో రిపేర్లు వసుతలకు సంబంధించి ప్రతిపాదనలు పంపిస్తే తాను అధికారులకు పంపిస్తానని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు బండారు అప్పల నాయుడు, కొటాన అప్పారావు, శరగడం శంకరరావు, మిడతాడ మహలక్ష్మినాయుడు, తమడాన బంగారు నాయుడు, కె.రామకృష్ణ రాజు, డాక్టర్లు కిశోర్‌కుమార్, రమేష్‌బాబు, జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం సొంత నిధులతో రోడ్డు పనులు

అనకాపల్లి : అనకాపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు కొణతాల సీతారాం ఆధ్వర్యంలో శనివారం ఆ పార్టీ కార్యకర్తలు శ్రమదానం చేశారు. పట్టణంలోని గుండాల జంక్షన్ వద్ద ఉన్న ఆర్ అండ్ బి రహదారి శిథిలావస్థకు చేరిన తరుణంలో సీతారాం ఆ రహదారి మరమ్మతుల కోసం రెండు లక్షల రూపాయల సొంత నిధులను కేటాయించారు. దానిలో భా గంగానే ఆయన స్వయంగా పని చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాకాడ మదన్, సురభి హరీష్, గల్లా వినోద్, దాడి పరదేశినాయుడు, పాము పైడిరాజు, వెల్లంకి గోవిందు, ఐ. నాయుడు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన ఆలయం వినాయక లడ్డూ వేలం

కొయ్యూరు : మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో ప్రధాని వినాయక ఆలయంలో శనివారం నిర్వహించిన లడ్డూ వేలంపాట ఆసక్తిగా సాగింది. 11కిలోల వినాయక లడ్డూ ప్రసాదాన్ని శింగవరం గ్రామానికి చెందిన ముఖ్వలరాజు రూ.2621లకు వేలం దక్కించుకున్నారు. సోమవారం నిమజ్జన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడతామని కమిటీ సభ్యులు కాశపు గోవిందు, అనిశెట్టి జనార్ధన్, కరాచి రామకృష్ణ, గూడెపు శేషు, సాగి రాజు, నగేష్, చింతా చిన్ని, చింతా సుబ్బు, గల్లారాజా, రాయవరపు లక్ష్మి పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE FAMILY COURT AT VISAKHAPATNAM.**
**FCOP No.685/2018**
**Between**
**Smt Adapa (Mamidi) Neelima ... Petitioner**
**And**
**Sri Kiran Kumar Mamidi ...Respondent**

**NOTICE**

**To**
**Sri Kiran Kumar Mamidi,**
**Christian, aged 40 years,**
**S/o. Prasada Rao Mamidi,**
**A1, Samudradweep Apartment,**
**Kirlampudi Layout, Near YMCA,**
**Visakhapatnam-17.**

Please take notice that the above named petitioner has instituted the above petition against you for seeking divorce and the same stands posted to **22-10-2018 at 10:30 AM** for your appearance, on that day you are personally or through Advocate attend before the Honourable Court at **10.30 AM** failing which the matter will be heard and determined in your absence exparte as per law.

**Y.V.SUBBA RAO**
**Advocate,**
**D.No.9-36-20,**
**Pitapuram Colony,**
**Near Rotary Club,**
**Visakhapatnam-03.**

Visakhapatnam
Dt. 20-09-2018

**ప్రకటన**

మా క్లయింటుకు పెద్దాపురం గ్రామ కాపురస్తుడు నిట్టా ఇండేసు గారి కుమారుడు నిట్టా సుబ్బారావు గారి సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

మా క్లయింటుకు పెద్దాపురం గ్రామంలో సర్వే నెం.206/1 కు మరియు 202/1లలో య.3-36 సెంట్లు భూమి కలదు. సదరు భూమి మా క్లయింటు తల్లి గారి ద్వారా దాఖలు పడి అప్పటినుంచి హక్కు భక్తుములు కలిగి అనుభవించుచూ దివి.20-01-2015వ సం.రం తేదీని గుర్రాల సూరిబాబు గారి కుమార్తె శిరీష గారికి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ వ్రాయించి ఇచ్చి సదరు దస్తావేజు నెం.155/2015గా పెద్దాపురం రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిష్టర్ చేయించి ఇచ్చియున్నారు. కాగా సదరు మా క్లయింటుకు సదరు గుర్రాల శిరీషాకు మనస్పర్ధలు వచ్చి మా క్లయింటు హక్కునకు భంగం కలిగించే విధముగా సదరు శిరీషాగారు ప్రయత్నం చేస్తున్నందువలన దివి.20-01-2015వ సం.రం తేదీ పవర్ ఆఫ్ అటార్నీ (డాక్యుమెంట్ నెం.155/2015) ఈ రోజుననే అనగా దివి.20-9-2018 సం.రం తేదీని రద్దు పరుస్తూ ఈ రోజుననే సదరు శిరీషా గారికి మరియు పెద్దాపురం సబ్ రిజిస్ట్రారు వారికి నోటీసు పంపించియున్నారు.

కావున సదరు పవర్ ఆఫ్ అటార్నీ పురస్కరించుకుని ఎవరు ఎటువంటి లావాదేవీలు జరిపిననూ అవి మా క్లయింటును బైండు చేయవని యావన్మందికి తెలియజేయడమైనది.

ఇట్లు
దేవులపల్లి సూర్యనారాయణమూర్తి
అడ్వకేట్,
పెద్దాపురం.

పెద్దాపురం,
ది.20-09-2018

# సి.ఎం. కప్ పోటీలు ప్రారంభం



భీమునిపట్నం: స్థానిక సెయింట్ ఆన్స్ బాలికల ఎయిడెడ్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎ.పి. సి.ఎం కప్ మండల స్థాయి బాలికల టోర్నమెంట్ పోటీలను భీమిలి మండలాధ్యక్షురాలు యరబాల కృష్ణవేణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా ప్రతిభ చూపించాలని తెలిపారు. ఈ పోటీలకు భీమిలి మండలంలో వున్న అండర్ 14,17 విభాగంలో వున్న సుమారు 20 హై స్కూల్‌లకు చెందిన విద్యార్థినులు పోటీల్లో పాల్గొన్నారు. శనివారం వాలీబాల్, త్రో బాల్, కబాడీ, కోకో, పోటీలు జరిగాయి., హ్యాండ్ బాల్, అత్లిటిక్ పోటీలు ఆదివారం నిర్వహించనున్నట్లు తాళ్ళవలస జడ్ పి హై స్కూల్ పి.ఈ.టి స్పోర్ట్స్ ఇన్ ఛార్జ్ జాన్ రభీ తెలిపారు. ఉడా మినీ స్టేడియంలో బాలురులకు 24,25 తేదిలలో జరుగుతాయని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో భీమిలి జోనల్ కమీషనర్ పి.దుర్గాప్రసాద్, భీమిలి మండల టి.డి.పి.అధ్యక్షులు డి.ఎ.ఎన్. రాజు, సెయింట్ ఆన్స్ బాలికల ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కో ఆర్డినేటర్ దీపా, సెయింట్ ఆన్స్ స్కూల్ పి.ఇ.టి.నల్లా. శ్రీను, మజ్జిపేట పి.ఇ.టి. ఎన్.వి.ఎస్.వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనం

యానాం: వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నవరాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భంగా గణేష్ నిమజ్జనాన్ని ఘనంగా యానాంలో ఘనంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం స్థానిక రాజీవ్ గాంధీ బీచ్‌లోని ఎన్ఇసి జెట్టివద్ద దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ప్రోక్లేన్ ద్వారా ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా నిమజ్జనం ఏర్పాట్లు చేశారు. యానాం పట్టణ, గ్రామీణ ప్రాంతాలు, మరియు యానాం పరిసర ప్రంతాల నుండి వినాయకుని అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసుకువచ్చి గోదావరిలో నిమజ్జనం చేశారు. యువకులు వివిధ రంగులు జల్లుకొని, నృత్యాలు చేస్తు దారిపొడవునా బాణాసంచాలు కాలుస్తు, డప్పులు వాయిస్తూ తీసుకువెళ్ళారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా యానాం పోలీసులు భద్రతాఏర్పాట్లు సమీక్షించి రాకపోకలకు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేశారు. గణేష్‌కు దారిపొడువునా భక్తులు స్వాగతం పాలికారు. పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, కమీషనర్ జి. గౌరీసరోజ, ఎస్‌పి నితిన్ గోహల్‌లు ఈ నిమజ్జనాన్ని వీక్షించారు.

అగ్నికుల క్షత్రియ సేవా సంఘం ఆద్వర్యంలో తెప్పఉత్సవాన్ని నిర్వహించారు. రాజీవ్ గాంధీ బీచ్‌లోని బోటుపై విద్యుత్ అలంకరణమధ్య వినాయకుని ప్రత్యేకంగా అలంకరించి వేద పండితుల పూజల అనంతరం గోదావరిలో విహరింపచేశారు. పరిపాలనాధికారి, కమీషనర్, ఎస్పీ, దేవస్థానకమిటీ చైర్మన్ కాపుగంటి ఉమాశంకర్, సేవా సంఘం ప్రతినిధులు, తదితరలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున బాణాసంచాకాల్పులు నిర్వహించారు. వీటిని వీక్షించేందుకు యానాం, పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

# కుల,మతాలకు అతీతంగా ప్రణయ్ జ్వాల యాత్ర

అన్నవరం: తూ.గో.జిల్లా ఇటీవల గుంటూరు జిల్లా మిర్యాల గూడలో ప్రణయ్ పై జరిగినటువంటి హత్యకు నిరసనగా వాయిస్ ఫర్ ద రైట్ కామన్ మెన్ గ్రూపు ఆద్వర్యంలో నాయకులు శ్రీ బోడపాటి శివదత్త గారు చేపట్టిన ఉభయ తెలుగు రాష్ట్రాలు యాత్రలో భాగంగా కుల,మతాలకు అతీతంగా ప్రణయ్ జ్వాల యాత్ర కార్యక్రమంలో శనివారము అన్నవరం చేరుకుని స్థానిక రావిచెట్టు సెంటర్ వద్ద ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి దళితులపై జరిగిన హత్యకు మారుతీరావును తక్షణమే ఉరితీయాలని ఈ సందర్భంగా మాట్లాడటం జరిగింది.ప్రేమను కాపాడుకుందాం అదే మానవత్వాన్ని కాపాడుతుంది. విలువైన ప్రేమను వెకిలి ప్రేమగా చూడకండి అంటూ ప్రణయ్‌కు నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో శెట్టిబత్తుల. కుమార్ రాజా, బొబ్బరాడ.సత్య వర్రపసాద్ , తాటిపాక కృష్ణ,ప్రాత ప్రగడ.నాగార్జున ఆర్లు.సూరిబాబు, కొవ్వాడ.చిన్న, కొవ్వాడ. వీరబాబు, చైతన్య, ముప్పిడి.దుర్గా ప్రసాద్, ఆర్లు.శ్రీను మరియు దళిత నాయకులు పాల్గొన్నారు.

# అవంతీ విద్యాసంస్థ లో అద్విత్య 2కె 18 సంబరాలు



భీమునిపట్నం: తగరపువలస అవంతీ ఇంజనీరింగ్ మరియు ఫార్మసిటి కల్ సైన్స్ కళాశాల సంయుక్తంగా అద్విత్య 2కె 18 ఫ్రేషేర్స్ డే కార్యక్రమంకు రాష్ట్ర గనుల మరియు భూగర్భశాస్త్ర మంత్రి ఆర్.వి.ఎస్.కె.రంగారావు, జాయింట్ కమీషనర్ అఫ్ పోలీస్ డి.నాగేంద్ర కుమార్ లు జ్యోతి ని వెలిగించి ప్రారంభించారు. విద్యార్థులను తీర్చి దిద్దడంలో దేశ భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని గనుల శాఖా మంత్రి ఆర్వీ సుజయ కృష్ణ రంగారావు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ జీవితంలో ప్రతీ విద్యార్థికి గోల్ ఉండాలి, గోల్ చేరుకునేవరకు ప్రయత్నించాలని, చేరుకున్న తర్వాత కూడా విశ్రాంతి తీసుకోకుండా ఇంకా తెలియని విషయాలు తెలుసుకోవడానికి ప్రయత్నించాలని తెలిపారు. ప్రతీ విద్యార్థి తాము ఎంపిక చేసుకున్న కోర్సులకు న్యాయం చేసి, మంచి ఉద్యోగ, వ్యాపారాలలో స్థిరపడి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకు రావాలని సూచించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అనకాపల్లి ఎం.పి.ముత్తంశెట్టి . శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నాలుగు సంవత్సరాల విద్యా వ్యవధిలో ప్రతీ విద్యార్థి సామజిక విలువలతో కూడిన సాంకేతిక విద్యతో పాటు పరిశ్రమలకు అవసరమైన కమ్యూనికేషన్ మరియు నాయకత్వ లక్షణాలు వంటి ఉద్యోగ నైపుణ్యాలను అందజేస్తూ ఉద్యోగ సాదనకే కాక ఉద్యోగ కల్పనకు పాటు పడేలా తగుశిక్షణ అందిస్తున్నామని,ప్రభుత్వము మరియు పారిశ్రామిక వ్యక్తులు గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించి స్థానిక ప్రజలకు అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల శాసన సభ్యులు పతివాడ నారాయణ స్వామి నాయుడు, బ్రాండిక్స్ కంపెనీ పార్ట్నర్ పి.దొర స్వామి, లారెన్స్ లాబ్ వైస్ ప్రెసిడెంట్ బి.వి.ఆర్.కె.శ్రీనివాస్, అవంతి గ్రూప్ కళాశాలల ఎండి శ్రవణ్ కుమార్, జనరల్ సెక్రటరీ ఎం.ప్రియాంక, వైస్ ప్రెసిడెంట్ ఎం.వి.ఎస్.ఎస్. నందీశ్, ప్రిన్సిపాల్ టి.క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ బలోపేతానికి కృషి చేయండి

## దక్షిణ నియోజక వర్గం సమన్వయకర్త డాక్టర్ రమణ మూర్తి



విశాఖపట్నం : వైసీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని దక్షిణ నియోజకవర్గం సమన్వయ కర్త డాక్టర్ పీవీ రమణమూర్తి అన్నారు. దక్షిణ నియోజక వర్గంలో శనివారం వార్డు స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు, కార్యకర్తలతో మాట్లాడారు. టీడీపీ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని, అలాగే జగన్‌మోహన్‌రెడ్డి అందించనున్న సంక్షేమ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర విజయవంతంగా జరుగుతుండటం ఆనందాయకమని, ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని, ఆయనను ముఖ్యమంత్రిగా చూడటమే ధ్యేయంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కోలాగురువులు, తదితరులు పాల్గొన్నారు.

# 25న తుదివిడత కౌన్సిలింగ్

యానాం: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని అన్ని డిగ్రీ కోర్సులలో సీట్లను భర్తీచేయడానికి ఈ నెల 25న తుదివిడత కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పరుగు భాస్కరరెడ్డి తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. ఇప్పటివరకు పెన్‌టెక్ ద్వారా ఆప్లేచేసుకొని సీటు కోసం ఎదురుచూస్తున్నవారు, అప్లే చేయనివారు కూడా అర్హు లన్నారు. ఇదివరకు అప్లికేషన్ పెట్టకొని ఆర్డినేటర్ పెన్‌టెక్ పుదుచ్చేరి పేరుమీది తీసిన రూ. 300 డిడి, ఎస్సీ విద్యార్థులు అయితే రూ. 150 డిడిలతో హాజరు కావాలన్నారు. పూర్తి వివరాలకు ఆఫీసువేళ్ళల్లో సంప్రదించాలన్నారు.

# లెఫ్టినెంట్ గవర్నర్‌ను రీకాల్‌చేయాలి

యానాం: పుదుచ్చేరి ప్రభుత్వం నిరుద్యోగ యువత, ఎవిద్యార్థుల కోసం అమలుచేస్తున్న అనేక పథకాలను నిర్ణయాలను ఏకపక్షంగా అడ్డుకుంటున్న లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీని కేంద్ర ప్రభుత్వం తక్షణమే రీకాల్ చేయాలని డిఎంకె పార్టీ సీనియర్ నేత ఎఎంహెచ్ నాజీం డిమాండ్ చేశారు. ఉన్నత విద్య అభ్యసించే అభ్యర్థులకు ఉచిత విద్యను అందిస్తామంటూ పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామి ప్రకటించగా అతని పథకానికి లెఫ్టినెంట్ గవర్నర్ అడ్డుకున్నారని ఏడు సంవత్సరాలు నుండి పోలీసు నియామకాలు లేనందున జనరల్ కేటగిరి అభ్యర్థులకు ప్రభుత్వం వయోపరిమితిని 22 నుండి 24 సంవత్సరాలకు పెంచగా దానికి మోకాలు అడ్డేరన్నారు. ప్రభుత్వానిది నిర్ణాయాధికారమైతే, లెఫ్టినెంట్ గవర్నర్ జోక్యం చేసుకుంటూ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని నాజిం ఆరోపించారు.

# పత్తి గొందిలో వైకాపా ప్రచారం

తాళ్లరేవు: వైకాపా ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాన్ని ప్రతిఇంటికి అందించాలన్న లక్ష్యంతో వైకాపా ముమ్మడివరం నియోజకవర్గ సమన్వయ కర్త మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకటసతీస్ కుమార్ ఆధ్వర్యంలో పత్తి గొంది గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. డిసిసివి జిల్లా ఉపాధ్యక్షుడు దున్నా జనార్ధనరావు, మాజీ సర్పంచ ఉడుపూడి శివన్‌నారయణ ఆధ్వర్యంలో రావాలిజగన్ కావాలి జగన్ నినాదంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కరపత్రాలు పంపిణీచేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజల వైకాపా నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో దడాల జగదీశ్వరరావు, రెడ్డి సతీష్, టిల్లపూడి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ రేవు మల్లేశ్వరి, స్థానిక నాయకులు, తదితరుల పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

భీమునిపట్నం: నోవాటెల్ భీమిలి రిసార్ట్స్ సిబ్బంది సంబరాల నేపధ్యంలో బాగంగా స్థానిక పాత బస్సు స్టాండ్ వద్ద నోవాటెల్ భీమిలి రిసార్ట్స్ ఆద్వర్యంలో సామాజికసేవలో బాగం గా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిభిరం ను జోనల్ కమీషనర్ పి.దుర్గాప్రసాద్ ప్రారంభించారు.ఇందులోకంటి.చెవి. దంత కంటి వైద్య పరిక్షలతో పాటు బి.పి. సుగర్,మరియు గుండె కు సబంధించిన పరిక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్. జి.గోపీకృష్ణ, ఆర్.వెంకటరావు, గోపి నోవాటెల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పార్కులో స్వచ్ఛ భారత్



యానాం: స్థానిక అంబేద్కర్ నగర్‌లోని పార్కులో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం ఉదయం పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, మున్సిపల్ కమీషన్ జి. గౌరీసరోజ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కృష్ణసుధాకర్ ఆద్వర్యంలో అంబేద్కర్ పార్కులు పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని పిచ్చి మొక్కలను తొలగించి శుబ్రంచేశారు. ఎటువంటి అంటువ్యాధుల ప్రభలకుండా పారిశుద్ధ్య కార్మికులు బీచింగ్ పౌడర్ జల్లారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సుబాస్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ విద్యార్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రఘు విద్యాసంస్థలో మైఖల్ ఫారడీ జయంతి



భీమునిపట్నం: భీమిలి మండలం దాకమర్రి రఘు విద్యాసంస్థ లలో మైఖల్ ఫారడీ జయంతిని పురస్కరించుకొని ఇ.ఇ.ఇ, అండ్ ఇ.సి.ఇ విద్యార్థి విభాగం సంయుక్తంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చసిన కార్యాయ నిర్వాహక సభ్యులు డాక్టర్ ఎస్.లక్ష్మి నారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైఖల్ ఫారడీ శాస్త్ర సాంకేతిక రంగానికి ఆయన చేసిన సేవలు గురించి విద్యార్థులకు వివరించారు.అలాగే డిజైన్ టెక్ సిస్టమ్స్‌కి చెందిన ప్రదీప్ కుమార్, కె.శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్‌కు స్కిల్ డెవెలప్మెంట్ విది విధానాలను సెన్సిటైజేషన్ ప్రోగ్రాం యొక్క ఆవశ్యకత ను విద్యార్దులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో రఘు విద్యా సంస్థల కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫసర్ కామేశ్వరరావు, ప్రొఫసర్ సత్యనారాయణ, ఇ. ఇ. ఇ , ఇ .సి.ఇ. విభాగాదిపతులు విద్యార్దులు పాల్గొన్నారు.



*భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సెప్టెంబర్ 25 తేదీతో ఓటర్ నమోదు కార్యక్రమం ముగుస్తున్నందున ఓటర్ లిస్టులో తప్పుల పడిన వాటిని సవరణచేసుకొనుటకు 25వ తేదీలోగా అప్లే చేసుకోవాలి. ఈ విషయమై ఏ విధమైన సహాయ సహాయ సహకారాలు కావసినచో ఎటువంటివి అశించకుండా మీకు సహాయం చేయటానికి సిద్ధంగా ఉన్నామని, దీనిపై ప్రతివార్డులో జనసేన ఆటోలు ప్రచారం చేయుటకు నిర్ణయించుకున్నామని జనసేన విశాఖ విశాఖదక్షిణ నియోజకవర్గం నాయకులు గంపల గిరిధర్ తెలియజేశారు.*

# ప్రధానోపాధ్యాలకే డ్రాయింగ్ పవర్ కల్పించాలి-యుటిఎఫ్ డిమాండ్

అనంతగిరి : పాడేరు ఐటీడీఏ పరిధిలోగల గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాల డ్రాయింగ్ పవర్ నుండి తొలగించడం అధికారుల నిరంకుసత్వానికి పరకష్టమని వారు ఆవేదన వ్యక్తం చేశారు అలాగే ఏటీడబ్ల్యూలకు టెక్నికల్ అధికారం లేకపోయినా గుడ్డిగా డ్రాయింగ్ పవర్ బధలయించడం సరికాదని ఎచ్ ఎం ల గజిటెడ్‌అధికారాలను దుంగలోతొక్కడం అవుతుందని వారు వాప్ అయ్యారు ఏటీడబ్ల్యు హాస్టల్ ల పైన దృష్టిలో పెట్టడం కష్టంగా ఉన్నప్పుడు విద్యావిషయక అంశాలపై అధికారమిచ్చి డ్రాయింగ్ పవర్ ఎలా అప్పనంగా అప్పగిస్తారని అలాగే టీచర్ యొక్క ప్రమాణాలను అంచనవేసి ఏ విధంగా వార్షిక ఇంక్రిమెంట్ లు ,ఇతరశాఖ పరమైన విషయాలలో ఎలా దృష్టి పెట్ట గలరని యూటీఎఫ్ నాయకులు ఉన్నత,ప్రాథమిక శాఖ ప్రశ్నించింది అధికారులు పునర్ సమీక్షించాలని వారు కోరారు.

# ఓటర్ల నమోదు ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

విశాఖపట్నం: స్పెషల్ సమ్మరి రివిజన్‌లో భాగంగా జనవరి 2019 నాటికి 18 సంవత్సరాలు వచ్చిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదుచేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని దానికి సంబంధించి పొలిటికల్ పార్టీల ప్రతినిధులు భాగస్వామ్యమై సహకారం అందిచాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శనివారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల నమోదు ప్రక్రియను పాదర్శకంగా నిర్వహించి ఖచ్చితమైన ఓటర్ల లిస్టును తయారు చేసే ఉద్ధేశ్యంతో పనిచేస్తున్నామని ప్రజా ప్రతినిధులు నియోజకవర్గాల వారిగా, బూత్ లెవెల్ స్థాయిలో ఓటర్ల పూర్తి వివరాలనుఅందచేయాలన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలననుసరించి ఎలక్టొరల్ రోల్స్ 2019 నాటికి సంబంధించి 1వ తేది సెప్టెంబర్ 2018న డ్రాఫ్ట్ రోల్స్ పబ్లికేషన్ చేయడం జరిగిందన్నారు. అక్టోబర్ 31వ తేది వరకు ఓటర్ల నమోదుకు సంబంధించి క్లయిమ్స్ మరియు అబ్జెక్షన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. నవంబర్ 30వ తేదిన తప్పు ఒప్పులకు సంబంధించిన లిస్టును విడుదల చేయడం జరుగుతుందన్నారు. 2019 జనవరి 3వ తేదిలోపు మొత్తం డేటాను ప్రచురించి జనవరి 4వ తేదిన ఎలక్టోరల్ రోల్స్ తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియకు సంబంధించి జిల్లాలో 18 నుండి 18 సంవత్సరాల వయస్సుగల వారు 166479 మంది వరకు నమోదుచేయాల్సి ఉందన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా కళాశాలలు, మాల్స్, మార్కెట్లు, నంతలు, మెయిన్ సెంటర్లలలో మరియు సినిమా థియోటర్లు, కేబుల్ టివి ప్రసారాలలో విస్తృత ప్రచారం చేయడం ద్వారా ఓటర్ల నమోదునుచేపట్టడం జరుగుతుందన్నారు. ఓటర్ల లిస్టులో వలసలు, చనిపోయినవారి వివరాలను సంబంధిత బూత్ లెవెల్ ఏజెంటుకు తెలియజేయాలన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియను పారదర్శకంగా చేయడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంత మండలాలలో అదనంగా 91 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



2 కిలో మీటర్లు దాటిన ప్రాంతాల వారు ఓటు హక్కును వినియోగించుకొనేందుకు వీలుగా ఉచిత రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ఎన్నికల ప్రక్రియకు సంబంధించి జిల్లాకు ప్రత్యేక రోల్ అబ్జర్వర్‌గా నాగులపల్లి శ్రీకాంత్‌ను ప్రభుత్వం నియమించడం జరిగిందన్నారు. ఈ నెల 26వ తేదీసాయంత్రం 4 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో ఆయన సమావేశాన్ని ఏర్పాటుచేయనున్నారన్నారు. కాబట్టి అన్ని పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు హాజరై ఎన్నికల ప్రక్రియపై సలహాలను సూచనలను అందచేయవచ్చునన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సి. చంద్రశేఖర రెడ్డి, సిపిఐ తరుపున దేవరకొండ మార్కెండేయులు, టిడిపి తరపున ఎపిఎం సత్యన్నారాయణ, బిజెపి తరుపున ఎన్ విజయానందరెడ్డి, బిఎస్‌పి తరుపున ఎ దాలిరాజు, కాంగ్రెస్ పార్టీ తరుపున జి. శ్రీనివాసరావు, వైఎస్ ఆర్ సిపి తరుపున దొడ్డి సతీష్, కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దేశం నాయకులు దద్దమ్మలా?

## అవినీతి రుజువు చేయండి: బొత్స ఆగ్రహం



విజయనగరం: తనపై అవినీతి ఆరోపణలు చేస్తున్న తెలుగుదేశం నాయకులు ఈ నాలుగేళ్ల అధికారంలో ఉండి ఎందుకు విచారణ చేసి వాటిని నిరూపించలేదని రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియరు నాయకులు బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. వారిని చేతకాని దద్దమ్మలనాలా లేక దిగజారి మాట్లాడుతున్నారా ? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారము కొత్తవలస మండలం దేశపాత్రుని పాలెం వద్ద జగన్‌పాదయాత్ర 3వేలు కిలోమీటర్లు పూర్తి చేయునున్న సందర్భంగా ఏర్పాటు చేసిన పైలాన్ వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వైయస్సార్ సి.పి. రాష్ట్ర నాయకులు బొత్స సత్యనారాయణ మాట్లాడారు. ముఖ్యమంత్రి పలు ధపాలు జిల్లా పర్యటనకు వచ్చి ఎన్నో వరాలు ప్రకటించారని వాటిని ఇప్పటికి అమలు చేయలేదన్నారు. గిరిజన యూనివర్సిటీ, విజయనగరం స్మార్ట్ సిటీ, గ్రీన్‌ఫీల్డు ఎయిర్ పోర్టు, తోటపల్లి ప్రాజెక్టు పూర్తిచేయుట, విజయనగరంలో సంగీత లలిత కళల ఆకాడమీ, ప్రభుత్వ వైద్యకళాశాల, జిల్లాను పారిశ్రామికవాడగా తీర్చిదిద్దడం, ఎలక్ట్రానిక్ హబ్ ఏర్పాటు వంటి వరాలు జిల్లాకు ప్రకటించి ఇప్పటికి ఏ ఒక్కటి ఏర్పాటు చేయకుండా జిల్లా ప్రజలను మోసం చేశారని సత్తిబాబు దుయ్యబట్టారు. తోటపల్లి రిజర్వాయరు వద్ద ముఖ్యమంత్రి ఒకరాత్రి నిద్రచేసి ప్రాజెక్టు తామే పూర్తి చేసామని చంద్రబాబుతో పాటు ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పుకోవడం నవ్వుతెప్పిస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనలో దివంగత డా॥ రాజశేఖరరెడ్డి కృషితో 90శాతం పనులు పూర్తిచేశామని మిగిలిన పదిశాతం ఇప్పటికి పూర్తికాలేదని, పిల్ల కాలువలు కూడా ఏర్పాటు చేయలేని పాలన తెలుగుదేశం ప్రభుత్వందని సత్యనారాయణ ఎద్దేవా చేశారు. చంపావతి, నాగావళి, వేగావతి నదులు అనుసంధానం చేస్తామని చంద్రబాబు చెప్పిన మాట ఏమయ్యిందని ఆయన దేశంనేతలను ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నెల్లిమర్ల వచ్చినపుడు తారకరామతీర్థసాగర్ పూర్తి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారని తారకరామ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉందన్నారు.

హుద్‌హుద్ తుఫాను నష్టపరిశీలనకు గుర్లమండలానికి వచ్చి ఆ మండలంలో 30పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించారని నాలుగేళ్లయినా దీనికి దిక్కు లేకుండా పోయిందని సత్యనారాయణ అన్నారు. పెందుర్తి నుండి అరుకుకు నాలుగు వరసుల రోడ్లు వేస్తామని చంద్రబాబు చెప్పారని అదేమయ్యిందని దేశం ఎమ్మెలేని ప్రశ్నించారు. నాలుగేళ్లు ఎన్.డి.ఎ.ప్రభుత్వంతో అంటకాగి, రాష్ట్రాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేక పోయారని సత్యనారాయణ నిలదీశారు.నాలుగేళ్లు కేంద్ర విమానయానశాఖ మంత్రిగా పనిచేసిన అశోక్‌గజపతిరాజు భోగాపురం విమానాశ్రాయం టెండర్లు స్వంతశాఖకు దక్కకుండా చేసి ప్రైవేటుకు కట్టబెట్టి ముఖ్యమంత్రి , అశోక్‌లు అవినీతికి బ బార్లా తలుపులు తీసారని ఆయన ఆరోపించారు. వ ట్టి సీ వం, పోలవరం ప్రాజెక్టు పనులలో కోట్లాదిరూపాయలు అవినీతికి పాల్పడినట్లు కాగ్ నివేదిక చదివితే తెలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి అవినీతికి ఇంతకన్నా రుజువులేముంటాయని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో నేను పదేళ్లు మంత్రిగా ఉండి జిల్లాను అభివృద్ధి చేసి పారదర్శక పాలన అందించానని తెలిపారు.వెనుకబడిన ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమలో నాలుగుజిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహాలో నిధులు తేవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఈ ప్యాకేజీ కూడా పూర్తిస్థాయిలో కేంద్రం నుండి తీసుకు రాలేని అసమర్ధ ప్రభుత్వం మీదని మీపాలనలో జిల్లా అధోగతి పాలయ్యిందని ముఖ్యమంత్రిని నిలదీశారు. ముఖ్యమంత్రి , అశోక్‌గజపతిరాజులు ఈ జిల్లా వెనుక బాటుకి కారకులన్నారు. అనంతపురంలో పార్లమెంటు సభ్యుడు దివాకరరెడ్డి, పోలీసులు దుర్భాషలాడుకోవడం చూస్తుంటే రాష్ట్రంలో దౌర్భ్యాగ్యపాలన నడుస్తుందని సత్తిబాబు ఎద్దేవా చేశారు.

ప్రతిపక్షనేతగా వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలు తెలుసు కొనుటకే ప్రజాసంకల్పపాదయాత్ర చేస్తున్నారని సత్తిబాబు స్పష్టం చేశారు. 2003లో నాటి ప్రతిపక్షనేత డా॥ రాజశేఖరరెడ్డి ప్రజా ప్రస్థానం పేరిట విస్తృత పాదయాత్ర చేసి ప్రజాభిమానంతో 2004లో అధికారం చేపట్టారని గుర్తుచేస్తూ నేడు జగన్‌మోహన్‌రెడ్డి అంతకంటే ఎక్కువ దూరంగా పాదయాత్ర నిర్వహిస్తున్నారని ఆయన కూడా 2019లో అధికారంలోకి రావడం తథ్యమని సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం నాయకులు చేస్తున్న అవినీతి దోపిడీ, వారి అకృత్యాలుకు ప్రజలు చరమగీతం పాడుతారన్నారు.

**జగన్ పాదయాత్రను స్వాగతించండి, ఆశీర్వదించండి**

వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రజాసంకల్పయాత్ర ఈ నెల 24న జిల్లా సరిహద్దు కొత్తవలస మండలం చింతలపాలెం వద్దకు ప్రవేశిస్తుందని మనం చేయక మొక్కవోని దీక్షతో ప్రజా సమస్యలపై చేస్తున్న పాదయాత్ర విజయవంతానికి ప్రజలు తమ సంఘీభావం తెలిపి జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని బొత్స సత్యనారాయణ కోరారు. విజయనగరం జిల్లా నుండే పైలాన్ ప్రారంభంతో వైసిపి విజయశంఖారావం పూరిస్తుందని సత్తిబాబు అన్నారు. 24న చింతలపాలెంలో ప్రవేశించిన ప్రజాసంకల్పయాత్ర అదేదినం కొత్తవలస చేరుకొని అచ్చట బహిరంగసభ ఉంటుందన్నారు. అచ్చటనుండి లక్కవరపుకోట, తలారిలు మీదుగా గజపతినగరం నియోజకవర్గంలోని అలమండ సంతకు చేరుకుంటుందని, భీమసింగి మీదుగా విజయనగరం నియోజకవర్గంలో పాదయాత్ర చేరుకుంటుందని ప్రజలు తమసమస్యలు పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి తెలపాలని బొత్స సత్యనారాయణ తెలిపారు.

ఈ సమావేశంలో పార్టీ శాసనమండలి సభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి, శాసన సభ్యులు పి.రాజన్నదొర, శ్రీమతి పుష్పశ్రీవాణి, జిల్లా రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) , నియోజక వర్గాల సమన్వయకర్తలు కడుబండి శ్రీనివాసరావు, పి.సాంబశివరాజు, బొత్స అప్పలనర్సయ్య, శంబంగి వెంకటచినఅప్పలనాయుడు, బెల్లాన చంద్రశేఖర్, అలజంగి జోగారావు, ఎస్.పరీక్షిత్‌రాజు, మాజీ ఎమ్మెల్యేలు వాసిరెడ్డి వరదరామారావు, బడ్డుకొండ అప్పలనాయుడు, విశాఖ జిల్లానాయకులు



ఘనస్వాగతం పలకాలని ప్రజలను, పార్టీ శ్రేణులను బొత్స సత్యనారాయణ కోరారు.

దేశపాత్రునిపాలెం వద్ద జగన్ పాదయాత్ర 3వేలు కిలోమీటర్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఏర్పాటైన స్థూపాన్ని జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరిస్తారన్నారు. ఎండైనా, వానయినా లెక్క ఎమ్.వి.సత్యనారాయణ, డిసిఎంఎస్ చైర్మన్ రమణరాజు, ఇందుకూరి రఘురాజు, నెక్కలి నాయుడుబాబు, అంబళ్ల శ్రీరాములునాయుడు, కె.వి.సూర్యనారాయణ రాజు, కందుల రఘుబాబు , జమ్మాన ప్రసన్న, ఎం.ఎల్.ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాకు పింఛన్ ఇవ్వండి

**మొదటిపేజీ తరువాయి :**

వైయస్.జగన్ తప్పనిసరిగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

**కాపు యువత సంఘీభావం** : ఇంకా కాపు యువత ప్రతినిధులు కూడా జననేతను కలిసి యాత్రకు సంఘీభావం ప్రకటించారు. అధికారంలోకి రాగానే కాపు కార్పొరేషన్‌కు రూ.10వేల కోట్లు కేటాయిస్తామన్న వైయస్.జగన్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేసిన కాపు యువత ప్రతినిధులు, జననేత సీఎం అయితేనే ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని స్పష్టం చేశారు. **ముస్లింల మద్దతు** : ఇంకా ముస్లింలు కూడా పాదయాత్రలో జననేతను కలిసి యాత్రకు మద్దతు తెలిపారు. **పార్టీలో చేరికలు** : రామవరంలో వైయస్.జగన్‌ను కలిసిన తూర్పుగోదావరి జిల్లా దేవీపట్నం మండల కాంగ్రెస్ నాయకురాలు కారం సావిత్రి వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. జననేత సమక్షంలో ఆమె పార్టీ సభ్యత్వం స్వీకరించారు. **అడుగడుగునా నీరాజనం** : కాగా పాదయాత్రలో ప్రతిచోటా జననేతకు ప్రజలు ఘన నీరాజనం పలికారు.














విశాఖ పశ్చిమ నియోజకవర్గ వార్డుఅధ్యక్షులు,సిటీ మరియు స్టేట్ కమిటీ నాయకులు మరియు పశ్చిమ నియోజకవర్గ కుటుంబ సభ్యులతో ఈ నెల 25,26,27 తేదీలలో నిర్వహించభోయే కార్యక్రమాలు గురించి సమావేశం నిర్వహించిన విశాఖ నగర YSRCP అధ్యక్షులు డా:విజయప్రసాద్ మళ్ళ మాజీ మీూా విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త.





# జగనన్నకు తోడుగా...



విశాఖపట్నం : ప్రజాసంకల్ప యాత్ర 3000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి ఆధ్వర్యంలో ఈ నెల 24 , 25 , 26 , 27 తేదీలలో వివిధ క్రార్యక్రమలు నిర్వహించే0దుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ఈ నెల 24వ తేదీన ఉదయం 10 గం లకు బైక్ ర్యాలీ చేపట్టనున్నారు. ఈ బైక్ ర్యాలీలో 150 మోటార్ బైక్ లతో దక్షిణ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగె 25 , 26 , 27 తేదీలలో నియోజకవర్గంలో అన్ని వార్డులను కలుపుకొని అన్ని ప్రాంతాల్లో పాదయాత్ర నిరవధికంగా నిర్వహిస్తున్నామన్నారు.చివరిరోజు 27 న స్థానిక వుమేన్స్ కాలేజీ ఎదురుగా, సెంట్రల్ పార్క్ ఆవరణంలో భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నామని రమణమూర్తి తెలియజేశారు.





*ప్రజా సంకల్పయాత్రలో భాగంగా శనివారం జననేత జగనన్నతో అడుగులో అడుగేస్తూ ముందుకు సాగిపోతున్న ఉత్తర నియోజకవర్గం వైకాపా నాయకులు చొక్కాకుల వెంకటరావు, ప్రముఖ వ్యాపార వేత్త బోకం శ్రీనివాస్*

## కేరళ వరద బాధితులకు
# శ్రీ శారదాపీఠం తరపున సహాయక చర్యలు చేపట్టండి

### శారదాపీఠం, శంకరసేవ ట్రస్టు సభ్యులకు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి పిలుపు





విశాఖపట్నం : షణ్మతస్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు ఋషికేశ్ నందు చాతుర్మాస్య దీక్షలో ఉన్న కేరళ వరద బాధితుల కొరకు విశాఖ శ్రీ శారదాపీఠం తరపున సహాయక చర్యలు చేపట్టమని శ్రీ శారదాపీఠం సభ్యులకు, శంకరసేవ ట్రస్టు సభ్యులకు ఆదేశించటం జరిగింది. శ్రీ స్వామివారికి గిరిజన ప్రాంతంలో నివసించే వారంటే ఎంతో మక్కువ. ఈ మధ్యకాలంలో వరదలు కారణంగా నిరాశ్రయులైన కేరళ గిరిజనులకు శ్రీ శారదాపీఠంవారు, శంకర సేవ ట్రస్టువారు సహాయక చర్యలను చేపట్టిన విషయం మరియు విశాఖపట్నం నుండి కేరళలోని గిరిజ ప్రాంతాలకు వస్త్రాలు, ఆహార పదార్థములు పంపించిన విషమం పాఠకులకు తెలిసిన విషయమే. కేరళకు చేరుకున్న వస్త్రాలు, ఆహార పదార్థములు కోజికోడ్, వయానంద్ జిల్లాలో గల గిరిజన ప్రాంతాలలో విశాఖ శ్రీ శారదాపీఠం మరియు శంకరసేవ ట్రస్టు తరపున సుదర్శన్‌భట్, కృష్ణ నంబూత్రి, మధుకర్, రాజీవ్ నంబూత్రి తదితరులు వరద బాధితులకు అందజేయటం జరిగింది.

ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో ఉన్న గిరిజనులు దయార్ధ హృదయంతో వారిని ఆదుకున్నందుకు శ్రీస్వామి వారికి ధన్యవాదములు తెలియజేయమని ప్రతినధులకు తెలిపారు. గిరిజన ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేయటంతో శ్రీ స్వామివారు తమ సంతోషాన్ని ఈ సందర్భంగా వ్యక్తం చేశారు.

# పాక్‌పై మళ్లీ అదే ప్రదర్శన పునరావృతం చేస్తాం!



దుబాయ్: ఆసియా కప్‌లో భాగంగా సూపర్-4లో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించిన భారత జట్టు ప్రదర్శనపై ప్రస్తుత కెప్టెన్ రోహిత్‌శర్మ సంతోషం వ్యక్తం చేశాడు. ఆదివారం పాకిస్థాన్‌తో జరగనున్న వన్డేలోనూ అదే స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తామని ధీమా వ్యక్తం చేశాడు. శుక్రవారం బంగ్లాపై జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేయగా, రవీంద్ర జడేజా నాలుగు వికెట్లతో రాణించాడు. దీంతో టీమిండియా ఏడు వికెట్ల తేడాతో బంగ్లాను మట్టికరిపించింది. మ్యాచ్ అనంతరం రోహిత్‌శర్మ మాట్లాడుతూ.. ఆరంభం నుంచే భారత జట్టు మ్యాచ్‌పై పట్టు సాధించింది. మా బౌలర్లు చక్కగా బౌలింగ్ చేశారు. ఆ తర్వాత లైట్ల వెలుగులోనూ మా బ్యాటింగ్ చక్కగా సాగింది. ప్రతి ఒక్కరూ తమ స్థాయికి తగిన ప్రదర్శన చేశారు. అలాంటి పిచ్‌పై బౌలర్లను రొటేట్ చేయడం చాలా ముఖ్యం. ఇది మాకు సవాల్‌తో కూడుకొన్నది. కానీ, వారు చాలా చక్కగా స్పందించారు. సరైన బంతులు సంధిస్తే తప్పక వికెట్లు దక్కుతాయన్నది అందరికీ తెలిసిందే. చాలా రోజుల తర్వాత వన్డే ఆడుతున్న జడేజా అద్భుత ప్రదర్శన చేశాడు. అతడితో పాటు అందరూ తమ వంతు కృషి చేశారు. అని అన్నాడు. ఆదివారం పాక్‌తో జరగనున్న మ్యాచ్‌పై మాట్లాడుతూ.. ప్రణాళిక ప్రకారం వెళ్తే ఏదైనా సులభంగా గెలవవచ్చు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను సరికొత్తగా మొదలుపెడుతూ, పూర్వపు ప్రదర్శనను కొనసాగిస్తాం అని పేర్కొన్నాడు.

# లంకపై భారత్ ఘన విజయం



న్యూఢిల్లీ : భారత మహిళల జట్టు మరో ఘన విజయం సాధించింది. శ్రీలంక మహిళల జట్టుతో శనివారం జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. సూపర్ ఫామ్‌లో ఉన్న యువ క్రికెటర్ జెమీమా రోడ్రిగెజ్(57: 40 బంతుల్లో) అర్ధశతకంతో రాణించడంతో భారత్ అలవోకగా విజయాన్నందుకుంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 2-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రైద్దైంది. 132 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన టీమ్‌ఇండియా ఆరంభంలో గొప్ప శుభారంభం లభించేదు. అయినప్పటికీ వన్‌డౌన్‌లో వచ్చిన జెమీమా ఆతిథ్య బౌలర్లను ధాటిగా ఎదుర్కొని పరుగులు సాధించింది. మరో ఎండ్‌లో వికెట్లు పడుతున్నా ఎలాంటి తడబాటుకు లోనుకాకుండా స్ఫూర్తిదాయక ప్రదర్శన చేసి 18.2 ఓవర్లలోనే భారత్‌ను విజయతీరాలకు చేర్చింది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన లంకను 131/8కే భారత్ కట్టడి చేసింది.


LOANS / లోన్స్

HAPPY HOMES

We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,

94902 33750




*మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు ఈ రోజు ఆనందపురం మండలం గిడిజాల గ్రామ పంచాయతీలో జిఎస్‌ఆర్ హౌసింగ్ కాలనీ, అంగన్వాడీ కేంద్రం, మరియు సిసి రోడ్లు ప్రారంభించారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి చంద్రన పెళ్లి కానుక అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల డైరక్టర్ మణి శంకర నాయుడు, డీఎల్డీఏ చైర్మన్ గాడు వెంకటప్పడు, ఆనందపురం ఎంపీపీ చెన్నా వరలక్ష్మి నరసింహారావు, గిడిజాల గ్రామ సర్పంచి కోరాడ రాము, కాకర రమణ, గండ్రెడ్డి సోమునాయుడు, వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.*

# జగన్‌కు ప్రజా శ్రేయస్సు పట్టడం లేదు : ఉమా



కర్నూలు : రాయలసీమ ప్రాంతంలో ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజల హృదయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలిచారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. రాయలసీమ ప్రాంతంలో దశాబ్దాల తరబడి నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులను పూర్తిచేసిన ఘనత ఎన్టీఆర్, చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రతిపక్ష నేత జగన్‌కు పదవీ కాంక్ష తప్ప ప్రజల శ్రేయస్సు పట్టడం లేదని విమర్శించారు. అవుకు సొరంగం ద్వారా కడప జిల్లాకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా నీరందిస్తున్నామన్నారు. గతంలో కుప్పం అభివృద్దిని సీఎం రాజశేఖర్‌రెడ్డి అడ్డుకుంటే.. తమ ప్రభుత్వం మాత్రం పులివెందులకు నీరిచ్చి రైతులను ఆదుకుందన్నారు.

# బాణసంచా పేలి ముగ్గురి మృతి



రాజమహేంద్రవరం : తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని లాలా చెరువు ప్రాంతంలోని ఓ ఇంట్లో శనివారం తెల్లవారు జామున బాణసంచా పేలింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. బాణసంచా తయారు చేస్తుండగా విద్యుదాఘాతం కారణంగా భారీ పేలుడు సంభవించడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. సుబ్బారావుపేటలోని పూరింట్లో ముత్యాలరెడ్డి కుటుంబం నివాసం ఉంటోంది. ఇతను ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. వీరి కుటుంబం ఏటా దీపావళికి బాణసంచా తయారు చేస్తుంటుంది. ఈ సారి కూడా రాత్రి సమయంలో టపాసులు తయారు చేస్తున్నారు. విద్యుదాఘాతం కారణంగా ఒక్కసారిగా పేలుడు సంభవించింది. అగ్నికీలల్లో ముత్యాలరెడ్డి కుటుంబ సభ్యులు చిక్కుకున్నారు.

ఘటనా స్థలికి పోలీసులు వెళ్లి క్షతగాత్రుల్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముత్యాల రెడ్డి భార్య సూర్యాకాంతం, కోడలు ధనలక్ష్మి మృతి చెందారు.

అనంతరం కుమారుడు వినయ్‌రెడ్డి కూడా చనిపోయాడు. ముత్యాల రెడ్డి, అతని మేనకోడలు ఆస్పత్రిలో కోలుకుంటున్నారు.

# గీతంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి ప్రసంగం



సాగర్‌నరగ్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ను సుప్రిం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్. వెంకటరమణి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన న్యాయవ్యాది వృత్తిలో రాణించాలంటే ఆంగ్ల భాషపై పట్టుఉండాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలో అనుసరించే వివిధ చట్లాలను వాటి పూర్వ పరాలను ఆయన వివరించారు. ఆస్ట్రేలియాలో చట్టాలు క్రోడికరణ ప్రక్రియ విద్యార్థులు బాగా అర్థం చేసుకోవడంలో సహాయ పడుతుందని ఆయన వివరించారు. దేశంలో రూపొందిన న్యాయసూత్రాకు మూలం ప్రాచీన వేదాల నుంచి తీసుకున్నదేనన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ ప్రొఫెసర్ వై. సత్యానారాయణ మాట్లాడుతూ సామాజిక బాధ్యతలను కలిగిన న్యాయవాదులను గీతం ద్వారా అందిస్తామన్నారు. కార్యక్రమాంలో పలువురు సీనియర్ న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com